తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 28 డిసెంబర్ 2024 | పేజీలు-17



# రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

- రెండు వారాల పాటు అన్ని జిల్లాల్లో పర్యటన
- రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా
- క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్**

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భర - మిగతా2లో

# సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు



- రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు.
- ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు
- అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు.

# రాయికోడ్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి



- రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహా
- అభివృద్ధి నిరంతర ప్రక్రియ. అభివృద్ధి చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులది
- 6 గ్యారంటీల్లో భాగంగా జనవరి 26 నుండి నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కృషి
- పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం
- రాయికోడ్ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి



**సంగారెడ్డి, జనవరి 20, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి**

గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రాయికోడ్ మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నూతన ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్, వైస్ చైర్మన్ గోవ్వ భీమన్న, సభ్యులు గా, పి బసవంతరావు, ఉప్పరి విటల్ బేకర్ కృష్ణవేణి బి నర్సయ్య జొన్నాడ దత్త రెడ్డి లు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు. - మిగతా2లో

## రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ..

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులను అధ్యయనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు నివేదిక అందిస్తుందని తెలిపారు. రెండు వారాల పాటు విస్తృతంగా పర్యటించిన అనంతరం, రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధాన కారణాలతో పాటు గత ఏడాది వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదికను రూపుదిద్దుతుందని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏడాది పాలనలో రైతు ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది ఆందోళనకర పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని కూడా దాటకపోవడం, గతంలో అందిన రైతుబంధును ఆపివేయడం, ఇస్తామన్న 15 వేల రూపాయల రైతు భరోసా సైతం రద్దు చేయడం వంటి ముఖ్యమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. అలాగే, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ కారణంగా రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందని విమర్శించారు. రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న ఉద్దేశంతో ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

## రాయికోడ్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలందేళ చర్యలు చేపట్టిందన్నారు ఆరోగ్యంలో భాగంగా రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలకతీతంగా ఇందిర మైండ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. రాయికోడ్ ఆలయ అభివృద్ధి కోసం గతంలో విశేష కృషి చేసినట్లు తెలిపారు ఆలయ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయున్నట్లు మంత్రి తెలిపారు. రాయికోడు, కప్పాడ్ చౌరస్తా రోడ్డు 20 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. రాయికోడ్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు కృషి చేయునట్లు మంత్రి తెలిపారులోని రెసిడెన్షియల్ పాఠశాల మోడల్ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయునట్లు మంత్రి తెలిపారు. తన కార్యకర్తలు సర్పంచ్లు, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా ఎదగ డానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రాంతం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు రాయకోడ్ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయునట్లు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు.పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది.

అయితే అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని, అనవసరంగా ప్రజాధనం దుర్వినియోగం చేసేలా కేవలం కులగణన సర్వేపై ఆధారపడవద్దన్న సూచనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

### గ్రామ సభల్లో ఎంపిక




ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా అమలుచేస్తున్నామన్నారు. వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.12,000, భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12,000 ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో రూపొందించకుండా, గ్రామసభలలోనే ఖరారు చేస్తామన్నారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. చెరువులు, అడవులను రక్షిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఇంకా ఎలాంటి జాబితాలు తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల జాబితా గ్రామాల్లోనే తయారవుతుందని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భట్టి విక్రమార్క ప్రారభించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి హామీ ఇచ్చారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభలలో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.తెలంగాణలో మరోసారి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను తీసుకున్నప్పటికీ? వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవలే నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా? రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినట్లు సర్కార్ ప్రకటించింది. ఈ సర్వే ఆధారంగానే ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసింది. వీటిని పౌరసరఫరాల శాఖ గ్రామాల వారీగా విభజించి విడుదల చేసింది.ప్రాథమిక జాబితాలు విడుదల కావటంతో గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చాలాసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమ పేర్లు లేదని పలువురు వాపోతున్నారు. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని? అయినా తమ పేర్లు లేదని చెబుతున్నారు. కొత్త రేషన్ కార్డు జాబితాలు రావటంతో ప్రజల్లో అనేక అపోహాలు నెలకొన్నాయి. అయితే వీటిపై సర్కార్ క్లారిటీ ఇచ్చింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని స్పష్టం చేసింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను జారీ చేస్తామని చెప్పింది.

## చిత్రపురి కాలనీలో అపోలో ఫార్మసీ నీ ప్రారంభించిన కొమ్మిరి శెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం నిర్వాహకులు సాయిబాబా ని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఓఓ రామ్ మోహన్,సిఓఓ ప్రసాద్,మేనేజర్ కృష్ణ,సిఓఓ రెడ్డప్ప రెడ్డి,రామ్ కుమార్ డీజీఎమ్, సుబ్బారెడ్డి డీజీఎమ్,గంగి రెడ్డి డీజీఎమ్,నాగరాజు మేనేజర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దార్గుపల్లి నరేష్, ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విగ్నేష్ గౌడ్ విరాళం

– ఆలయ కమిటీ సభ్యులకు 51 వేల చెక్కు అందజేత



చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ 51 వేల రూపాయల చెక్కును సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలయాలు భక్తి భావనకు ఆధ్యాత్మిక కేంద్రాలు అన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని తంగడపల్లి మాజీ సర్పంచ్ సత్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు, రాఘవేందర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, సుధాకర్ చంద్రయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, స్వతంత్ర రిపోర్టర్ రాఘవేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ లో సి సి రోడ్లకు శంకుస్థాపన చేసిన

–ఎమ్మెల్యే గాంధీ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 98 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..శిల్పా గార్డెన్స్, క్రాంతివనం,ఎన్ కె ఆర్ ప్రైడ్ కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సయ్యద్ నయీమ్, కుటుంబరావు, రవికిరణ్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామ్ కిషోర్ యాదవ్, హరి, రామలింగేశ్వర రావు, సందీప్, సురేష్ బాబు, క్రాంతివనం అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, మర్రి రెడ్డి, తిప్పన, ప్రకాష్ రెడ్డి, వివిన్ రెడ్డి, రాజశేఖర్, దీపక్ మరియు శ్రీనివాస్, మల్లేష్, విజయ్, పవన్, ఫక్రుద్దీన్, తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ కె ఎస్ ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలలో రూ.1 కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,రాగం నాగేందర్ యాదవ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ....భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు,మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో సోమవారం శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ సుబ్రమణ్యం, మరియు నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసాము: పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శ్రీమతి శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన కౌన్సిల్ యొక్క చివరి సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. దుండిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద మరియు కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చెయ్యాల్సి ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంతన లేకుండా కృషి చేశామని మరోసారి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా ముందుకు సాగుతామన్నారు. అనంతరం సభ్యులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో



వైస్ చైర్మన్ పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, బొంగునూరి రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, బొంగునూరి నవిత సీనివాస్ రెడ్డి, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.సురేందర్ నాయక్, మేనేజర్, ఆర్.వో. ప్రభాకర్, మరియు మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అధునాతన ఆటోమోటివ్ శ్రేణిని ప్రదర్శించిన ఎల్గీ




ముషీరాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :

దేశంలోని ప్రముఖ గ్యారేజ్ పరికరాల తయారీదారు, ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఏటీఎస్ ఎల్గీ, భారత్ మొబిలిటీ ఎక్స్‌పో-2025లో అధునాతన ఆటోమోటివ్ సర్వీస్ సొల్యూషన్‌ల యొక్క అద్భుతమైన శ్రేణి 'ది ఆటో ఎక్స్‌పో కాంపోనెంట్స్ షో-25'ను ప్రదర్శించిందని ఏటీఎస్ ఎల్గీ ఎండీ ప్రవీణ్ తివారి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 21 వరకు యశోభూమిలో జరిగిన ఆటో ఎక్స్‌పో కాంపోనెంట్స్ షోలో ఆవిష్కరించినట్లు తెలిపారు. అత్యాధునిక, స్థిరమైన, విశ్వసనీయ పరిష్కారాలతో ఆటోమోటివ్ సేవా పరిశ్రమను పునర్ నిర్వచించడమే తమ దార్శనికత అని అన్నారు.

## ఘనంగా నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమం



ముషీరాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :

మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమాన్ని సోమవారం కాలేజీ క్యాంపస్ లో ఘనంగా నిర్వహించినట్లు మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ రావు(ఐఆర్ఎస్), గౌరవ అతిథులుగా హిందీ మిలాప్ మేనేజింగ్ ట్రస్టీ విప్మా వీర్, సింధు హాస్పిటల్స్ మెడికల్ ఇమేజింగ్ చీఫ్ డా.జ్వాలా శ్రీకళ, పారిశ్రామికవేత్త సుభాష్ గోయెంకా తదితరులు హాజరైనట్లు చెప్పారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు పట్నం మహేందర్ రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానం



కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి )

మేడ్చల్ జిల్లాలో మార్చి 1, 2025న నిర్వహించబోయే భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని జై భీమ్ మహాసేన మనవ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ మేరకు మంజునాథ్ అంజన్న ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మరియు హన్మంత్ రెడ్డి సభకు హాజరవుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, న్. ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డా. అవిజె జేమ్స్, భూదాల అమర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శ్రావణ్ కుమార్, భూదాల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యాంశాలుగా చేర్చాలని, బాల బాలికలకు రాజ్యాంగ విలువలు తెలియజేయాలని చర్చ జరుగనుంది.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు

కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి )

ప్రభుత్వ చీఫ్ విప్ శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , కమీషనర్ సాబేర్ అలి , మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భవ్యాస్ ఆనందం అపార్ట్మెంట్స్ నుండి హిల్ కౌంటీ వరకు మూడు బిట్ల రోడ్ డివైడర్స్, హిల్ కౌంటీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు రెండు బిట్ల డివైడర్స్,15,16 & 20 డివిజన్ల పరిధిలో జయదీపిక నుండి పూజిత ఎంక్లేవ్ వరకు కుడి,ఎడమ వైపు సీసీ రోడ్లు,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వద్ద బీటీ రోడ్, అండర్ మున్సిపల్ ఫండ్స్ ప్రగతి నగర్ మెయిన్ రోడ్ 2,3,4,5,6,



22, 23, 24%డ%25 డివిజన్ల సంబంధిత బీటీ రోడ్,2వ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ కమాన్ నుండి లోహిత అపార్ట్మెంట్ వయా శ్రీ కృష్ణ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్. ఎం. సి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, న్ ఎం సి ఆయ విభాగాల అధికారులు, మరియు సిబ్బంది,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేణు గోపాలస్వామి కళ్యాణం..

-హాజరైన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



నందిగామ, జనవరి 20(ప్రజాజ్యోతి):

ఫరూఖ్ నగర్ మండలం దేవుని పల్లి గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి కల్యాణ మహోత్సవము కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితరులు. ఈ సందర్భంగా కళ్యాణ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు అతిధులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రైమరీ స్కూల్లో పుట్టినరోజు వేడుకలు

- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన డాక్టర్ నరేష్ కుమార్ లావణ్య

చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):



పుట్టినరోజు వేడుకలు అంటే ఫంక్షన్ హాల్లో గానీ ఇంటి వద్ద టెంట్ వేసి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటాం. కానీ దానికి వినూత్నంగా డాక్టర్ నరేష్ కుమార్ లావణ్య దంపతులు ప్రభుత్వ పాఠశాలలో తమ బాబు ఇషాన్ మొదటి పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య నిర్వహించారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చెందిన డాక్టర్ నరేష్ కుమార్ లావణ్య దంపతులు తమ బాబు ఇషాన్ మొదటి పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘనంగా



నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. తమ బాబు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ను పెన్సిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో గ్రామస్తులు నరేష్ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేద పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యశాఖ

-డిప్యూటీ డిఎం ఎన్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి






నందిగామ, జనవరి 20(ప్రజాజ్యోతి):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చించోడు పరిధిలోని సబ్ సెంటర్ కిషన్ నగర్ ఏరియాలో శ్రీ జగద్గురువు పంచాచార్య వీర శైవ ఆగమ పాఠశాలలోని వేద పాండిత్యం నేర్చుకుంటున్న విద్యార్థులకు షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థులలో 95 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, వారిలో జలుబు, దగ్గు మరియు జ్వరం ఉన్న వారికి కావలసిన మందులను ఇవ్వడం జరిగింది. ఇందులో 33 మంది విద్యార్థులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది అని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి వైద్య అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టరు ముస్తాక్ హమ్మద్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రమ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్ఎం సుగుణ మరియు ఆశలు పాల్గొన్నారు.

## సర్వారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రారంభించిన వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు

(ప్రజా జ్యోతి) వంగూరు జనవరి 20



ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే దొంగతనాలను అరికట్ట వచ్చని వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు ఆయన సోమవారం వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులు చందాల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు సి ఐ విష్ణువర్ధన్ రెడ్డి వంగూర్ ఎస్సై మహేందర్ కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమ్మడిగా గ్రామస్తులందరూ ఏకతాటి పైకి వచ్చి చందాల ద్వారా కెమెరాలు తీసుకువచ్చి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందగ్గ విషయమని ఆయన అన్నారు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి గ్రామంలో గ్రామస్తులంతా మమేకమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే గ్రామాలు శాంతియుతంగా ఉండటమే కాక దొంగతనాలను. అలజడులు అరికట్టవచ్చని వారు తెలిపారు ప్రతి గ్రామంలో ప్రజలు ముందుకు రావాలని మండల ప్రజలకు వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లయ్య యాదవ్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వీరభద్రేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి: మంత్రి దామోదర్ రాజనర్సింహ






-6 గ్యారంటీల్లో భాగంగా జనవరి 26 నుండి నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కృషి

-అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.

-రాయికోడ్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి.

సంగారెడ్డి జనవరి 20(ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్,వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, సభ్యులు గా, పి బసవంతరావు,ఉప్పరి విటల్,కృష్ణవేణి, బి నర్సయ్య, జొన్నాడ దత్తరెడ్డి లు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ హాస్పిటల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలందేల చర్యలు చేపట్టిందన్నారు.రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.రాయికోడ్ ఆలయ అభివృద్ధి కోసం గతంలో విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయున్నట్లు మంత్రి తెలిపారు. రాయికోడు, కప్పాడ్ చౌరస్తా రోడ్డు 20 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాయికోడ్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు కృషి చేయునట్లు మంత్రి తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాల, మోడల్ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయునట్లు మంత్రి తెలిపారు. తన కార్యకర్తలు సర్పంచ్లు, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా ఎదగడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కార్యకర్తలకు సూచించారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని,ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రాంతం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు రాయకోడ్ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయునట్లు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మండల ప్రత్యేక అధికారి/ జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,ఆలయ ఈవో శివ రుద్రయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్ డ్రగ్స్ వ్యాపారం.

-ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన నిందితుడు

-120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ కిస్టల్స్ స్వాధీనం

-వాహనంలో తరలిస్తు ఉండగా పట్టివేత

-పట్టుబ డిన డ్రగ్ విలువ రూ. 21 లక్షలు

-రూ. లక్షలకు లక్షల జీతాలు

-సంఘంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ అనే గౌరవం

సంగారెడ్డి , జనవరి 20 ,ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-



వస్తున్న లక్షల జీతాలు, సంఘంలో లభించే గౌరవం కాదని, డ్రగ్స్ వ్యాపారం చేసి మరింతగా సంపాదించాలనే అలోచనలతో డ్రగ్స్ అమ్మకాలు చేపడుగతూ తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు డ్రగ్స్ను సరపరా చేయడానికి పూణే నుంచి హైదరాబాద్కు వాహనంలో ఎండిఎంఎ కిస్టల్ డ్రగ్స్ను తీసుకవస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సోమవారం సంగారెడ్డి, డి టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన ఉద్యోగి ఉదంతమిది. జమ్ముకాశ్మీర్కు చెందిన హర్జత్ సింగ్ (35) అనేవ్యక్తి హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఇంజనీరు తొలుతగా డ్రగ్స్కు అలవాటు పడ్డాడు. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో వస్తున్న జీతామంతా డ్రగ్స్కే ఖర్చువుతుండడంతో తానే డ్రగ్స్ వ్యాపారీగామారి తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు, ఇతరులకు డ్రగ్స్ను సరపరా చేసే స్థాయికి ఎదిగాడు. డ్రగ్స్ కోసం మహారాష్ట్ర పూణే ప్రాంతానికి టాటా కారులో వెళ్లి అక్కడి నుంచి 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్ను తీసుకొని దరాబాద్కు వస్తున్న క్రమంలో సంగారెడ్డి డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు కలిసి సంగారెడ్డి మల్కాపూర్ ఫ్లైఓవర్ తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో తనిఖీలు నిర్వహించగా వాహనంలో 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్, వాహనం విలువ రూ. 21.06 లక్షలు ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. డ్రగ్స్ పట్టుకున్న టీమ్లో సీఐ సిహెచ్. చంద్రశేఖర్, ఎస్సైలు బి.యాదయ్య,జి .హన్మంత్, పి.శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకర్రెడ్డి ఉన్నారు. డ్రగ్స్ను పట్టుకున్న డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ జి .శ్రీనివాసరెడ్డిలు అభినందించారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల మెరుగు ప్రత్యేక చర్యలు







-రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ

-మునిపల్లి, రాయికోడ్ మండలాలలో మంత్రి సుడిగాలి పర్యటన

-బుదేరా సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ డిగ్రీ పీజీ కళాశాల తనిఖీ

-నిర్మాణం పనుల పరిశీలన

-తాటిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పరిశీలన

-అభివృద్ధి పనులు నాణ్యతతో జరగాలి అధికారులను ఆదేశించిన మంత్రి

సంగారెడ్డి , జనవరి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

అందోల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి, రాయికోడ్ మండలాలలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యటించారు. ఈ సందర్భంగా బుదేరాలోని సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ డిగ్రీ పీజీ కళాశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న అదనప తరగతి గదుల నిర్మాణం పనులను, డ్రైనేజీ పనులను, క్రీడామైదాన నిర్మాణ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. విద్యాసంస్థలు జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బాలికల విద్య ప్రోత్సాహానికి చర్యలు చేపట్టామన్నారు. అనంతరం తాటిపల్లి గ్రామంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధిపై మంత్రి చర్చించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను సి ఎస్ ఆర్ నిధులతో చేపడతామన్నారు . కేజీబీవీ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు విశాలమైన డైనింగ్ హాల్ నిర్మాణం డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు అదనపు తర్వాతి గదుల నిర్మాణం పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులను సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్నట్లు మంత్రి విద్యార్థులకు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, డీఎస్పీ సత్తయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాడుదాం

-వందేళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ

-సిపిఐ పార్టీని బలపరచండి,

-ఎం బాల నరసింహ

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




నాగర్ కర్నూల్ జనవరి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సిపిఐ కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల లోకి అడుగుపెట్టిన సందర్భంగా తిమ్మాజీపేట మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఐ వందేళ్ళ జండా ను సిపిఐ కమ్యూనిస్టు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఎగురవేశారు, అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం బాల నరసింహ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నగరంలో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాల లోకి అడుగుపెట్టి నిత్యం పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దున్నేవాడికి భూమి కావాలని, ఆనాడు రాజా భరణ లను రద్దు చేయించిన ఘనత సీపీఐకే దక్కిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నుదన్ను నిలిచి ఇందిరమ్మ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు దున్నుకోవడానికి భూమి, పేదల నివసించడానికి ఇండ్ల జాగాలు ఇప్పించి ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో సిపిఐ పాత్ర కూడా ప్రధాన పాత్ర వహించింది, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గవర్నమెంట్ లో ఉన్నప్పుడు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేద కూలీలకు చేతినిండా పని ఉండాలని జాతీయ ఉపాధి హామీ పథకం వందరోజుల పని దినాన్ని కల్పించాలని కొట్లాడి సాధించింది, నిరంతరం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కార్మికులు కర్షకులకు అసంఘటిత రంగా కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ హక్కులను సాధించి పెట్టడంలో ముందంజలో ఉందన్నారు, ఇప్పటికైనా పార్టీ పుట్టినప్పటి నుండి పేదల పక్షాన నిలబడ్డ పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని సగర్వంగా చెప్పగలమన్నారు రానున్న భవిష్యత్తులో కూడా పేదల కోసం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని ఓట్ల కోసం గాని సీట్ల కోసం గాని కాకుండా పేదల పక్షాన పోరాటం చేసే పార్టీ సిపిఐ అని బాల నరసింహ తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్ ఖాజా మైనుద్దీన్ కామ్రేడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివ శంకర్, %ూ౯ఖీ% జిల్లా ఉపాధ్యక్షులు కేశమల్ల శివ కృష్ణ,యాదయ్య, సిపిఐ గ్రామ నాయకులు రాములు,ఆంజనేయులు, హమాలీ రాములు, కంపెనీల శ్రీరాములు, జంగయ్య,గోపాల్ నాయక్, వివిధ గ్రామాల సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు,

# గ్రామ సభల్లో అర్హులందరి పేర్లు ఆమోదించండి

-ఎవరికీ అన్యాయం జరగకుండా చూడండి

– జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల : జనవరి 20 (ప్రజా జ్యోతి)




ఈనెల 21 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను కూడా కొన్ని గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరు అవుతానని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు లో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారుల పైననే ఉందని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. అధికారులు ఆమోదించిన జాబితాలలో అనేకమంది అర్హుల పేర్లు లేవని ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులందరి పేర్లను జాబితాలో చేర్చి వాటిని గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని గ్రామసభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. తాను కూడా గ్రామసభలలో ఆకస్మికంగా పాల్గొంటానని వెల్లడించారు. అధికారులు గ్రామ సభలలో ఆమోదించిన జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా పంపాలని కోరారు. గ్రామ సభలలో అర్హులైన వారి పేర్లను జాబితాలోకి చేర్చడంలో ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్వయంగా గాని, లేదా 83280 09760 ఫోన్ నెంబర్ ద్వారా గాని ఫిర్యాదులు చేయాలని అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# యువరైతు ఆత్మహత్య

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 20:



అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి,శేఖర్ రెడ్డి (32)సం"అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం 12గంటలకు చోటుచేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మానవపాడు గ్రామానికి చెందిన బొంకూరు శేఖర్ రెడ్డి గత మూడేళ్ళ నుండి పంటలు పండిస్తూ దిగుబడులు రాక అప్పుల్లోకురుకుపోయాడు ఈ సారైనా పంటలు బాగా పండితే అప్పులు తీర్చుదామని అనుకున్నాడు.ఆర్డీఎస్ కు సాగునీరురాకపోవడం మిర్చి పంటకు పూర్తిగా తెగులు వ్యాపించడంతో మిర్చి పంట ధరలు తగ్గడం పూర్తిగా నష్టం వాటిల్లింది.ఈ సంవత్సరం కూడాపంటలురాకపోవడంతో అప్పు ఎలా తీర్చాలో అర్థంకాక మనస్థాపం చెంది తన సొంత పంట పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంటనే ఆసుపత్రికితరలించారు.దీంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్





**-వేల గొంతులు లక్ష డప్పులు మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేద్దాం**

**-ఉమ్మడి మద్దూరు మండలంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి20:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు నూతన కమిటీ ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతు గల కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు.ప్రతి గ్రామం నుండి మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అలాగే ఈనెల 29వ తారీకు నారాయణపేట జిల్లాకు మాదిగల ఆరాధ్య దైవం అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారు కనుక ఉమ్మడి మద్ధూర్ మండలం నుంచి పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఫిబ్రవరి 7 తారీఖు హైదరాబాదులో నిర్వహించబోయే సభకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన తో మాదిగ వాడల్లో గడపగడప ప్రచారం చేసి ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఉమ్మడి మద్ధురు మండలం కేంద్రంలో నుండి ప్రతి గ్రామం నుంచి మాదిగ బిడ్డ హైదరాబాద్ తరలిరావాలని కోరారు.హైదరాబాద్ వచ్చే ప్రతి ఒక్కరు తన సంకకు డప్పు వేసుకొని రావాల్సిందిగా తెలిపారు.మాదిగ సంస్కృతి అయిన మన ఆయుధం డప్పు ఈ డప్పు శబ్దంతోనే వర్గీకరణ వ్యతిరేకుల గుండె ఆగేలా వెయ్యి గొంతులు లక్ష డప్పులతో సమాధానం ఇవ్వాలని కోరారు.కాబట్టి ప్రతి కుటుంబం సంకకు డప్పు వేసుకొని హైదరాబాదు తరలి రావాలని మద్దూర్ మండల కమిటీ కోరారు.మద్దూర్ మండల నూతన కమిటీ అధ్యక్షులు కె.నరేష్ కుమార్ మాదిగ,మండల అధికార ప్రతినిధి మ్యాతరి రాములు మాదిగ,మండల ఉపాధ్యక్షులు ఎడ్ల పున్నయ్య మాదిగ,బి.నర్సింలు మాదిగ,నడ్డిరాజు మాదిగ,కొద్వాటి భీమ్రాజు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేష్ మాదిగ,మండల కోశాధికారి కేశవులు మాదిగ,మండల కార్యదర్శి జి.వెంకటయ్య మాదిగ,మండల ప్రచార కార్యదర్శి డప్పు కృష్ణ మాదిగ,మ్యాతారి విజయ్ కుమార్ మాదిగ,మండల





కార్యవర్గ సభ్యులు,రవికుమార్ మాదిగ,ప్రవీణ్ మాదిగ,తోక మోనేష్ మాదిగ,డప్పు బాలప్ప మాదిగ,దోరేపల్లి వెంకటన్న మాదిగ,సామెల్ మాదిగ,రాములు మాదిగ,మండల గౌరవ సలహాదారులు తలారి రాములు,ముదిరాజ్,చంద్రప్ప మాదిగ,ప్రభుదాస్ మాదిగ,గౌరగల కృష్ణ మాదిగ,దోరెప్ప మాదిగ,దుబాయ్ కృష్ణ మాదిగ,సురేష్ బాబు మాదిగ,కృష్ణ మాదిగ,బొడ్డు రవి మాదిగ,రాములు మాదిగ,అమీలు కుంట్ల వెంకటన్న మాదిగ,చెన్నప్ప ముదిరాజ్.ఖాజపూర్ సాయిలు,ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సినియర్ నాయకులు ప్రభుదాస్ మాదిగ,మద్దూరు మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ మాదిగ,డప్పు కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు గౌరగల కృష్ణ మాదిగ,దుబాయ్ కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ కోస్గి మండల సీనియర్ నాయకులు మల్కాపురం వెంకటయ్య మాదిగ,మద్దూరు మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎ.సురేష్ బాబు,బొంబాయి రాములు మాదిగ,చంద్రప్ప మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి (45) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి20:**



నారాయణపేట జిల్లాలో ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన కందులను వెంటనే కొనుగోలు చేయాలి: అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన కంది పంటను కొనుగోలు చేసేందుకు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కందుల కొనుగోలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,2024-25 వానకాలం సీజన్లో రైతులు పండించిన కందులను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు.జిల్లాలోని ఆలంపూర్, వడ్డేపల్లి,ఐజ,పుటాన్ దొడ్డి,గద్వాల మార్కెట్లలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో ముందుగా బుధవారం రోజున అలంపూర్,వడ్డేపల్లి మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కందులను కొనుగోలు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు 7,550/- చొప్పున కొనుగోలు చేయాలని సూచించారు.రైతులు నాణ్యమైన కందులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, మార్క్ ఫెడ్ డిఎం గౌరీ నగేష్,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ ఉపేందర్ వివిధ శాఖల సహాయ అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలి









**-సైబర్ నేరాల పట్ల మీరు, మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి**

**-గుర్తుతెలియని,అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు:కోస్గి సిఐ దస్రు నాయక్**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి20:**

నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కోస్గి సీఐ దస్రు నాయక్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల,మద్దూర్ ఎస్ఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ మద్దూర్ టౌన్ లో ఉట్కూరు ఎస్ఐ కృష్ణంరాజు అద్వర్యంలో పెద్ద జెట్రం గ్రామం,ఉట్కూరు మండలం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాల గురించి అధికారులు వివరించారు. సందర్భంగా కోస్గి సిఐ దాస్రు నాయక్ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ లో ఎస్ఐ రామ్ లాల్, ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు, మద్దూర్ లో ట్రాన్స్పోర్ట్ అధికారి దీప్తి పోలీసులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి






**-జిల్లా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం**

**-జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లోజనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**నాగర్ కర్నూల్ జనవరి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం,అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్లు, ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో సిద్ధంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, ప్రభుత్వ శాఖల, శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్ , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం మగ మనిషిని ఢీకొట్టడంతో మృతి

**-మృతి చెందిన వ్యక్తి ఎవరో గుర్తు తెలియదు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 20:**



ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఎర్రవల్లి మండలం బీచ్పుపల్లి గ్రామ శివారులో ని హైదరాబాద్ కి వెళ్లే బస్సు స్టాప్ దగ్గర 19-1-25 రోజు రాత్రి అందాజ 8:40 ని"ల సమయంలోగుర్తుతెలియని వాహనం మగ మనిషిని ఢీకొట్టడంతో ఆ మనిషి అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఆ మనిషి వయస్సు 40- 45 సం " ఉంటాయి మరణించిన వ్యక్తి ఎవరో గుర్తు తెలియడం లేదు మరణించిన వ్యక్తి చేతి కి పచ్చ రంగు దారం మెరూన్ రెడ్ రంగు షర్టు, బ్లాకలర్ పంచ ధరించి యూనాడు.ఈ వ్యక్తిని ఎవరైనాగుర్తుపట్టినట్లయితే ఇటిక్యాల ఎస్సై ని సంప్రదించవలెను. ప్రస్తుతం మృతదేహం గద్వాల హాస్పటల్ మార్చురిలో ఉన్నది.

## ఏక దశా దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జనవరి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



అంగన్వాడి టీచర్ జోగు పద్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యం కారణం వల్ల మృతి చెందిన విషయం విధితమే. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు పద్మ భర్త జోగు దేవస్వామి స్వగృహంలో ఏకాదశ దిన కర్మ లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చనిపోయిన కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిలుక వివేక్ రెడ్డి, లక్ష్మీనారాయణ,దానం బాలరాజు,మాధవులు,దామోదర్ రెడ్డి,చిలుక భాస్కర్,చింతకింది లింగం,చిలుక ఎల్లారెడ్డి,నాగ సాయిలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ శిక్ష అభియాన్ ద్వారా తరగతి గదుల మంజూరు

**నాగర్ కర్నూల్ జనవరి 20( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



తిమ్మాజీపేట మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో సర్వ శిక్ష అభియాన్ ద్వారా మంజూరైన అదనపు గదలను భూమి పూజ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మెరుగైన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతూ ఇరవై ఏడు లక్షల రూపాయలతో అదనపు గదులను భూమి పూజ చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్, శ్రీనివాస్ బహదూర్, హర్షవర్ధన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ సి మాధవులు,అబ్దుల్ రావూఫ్ రవీందర్ రెడ్డి లక్ష్మీనారాయణ,చింతకింది లింగం ముసలి దామోదర్ రెడ్డి,వెంకటయ్య,భాస్కర్ గౌడ్,అబ్దుల్ వాసీఫ్, వాసు,శేఖర్,మహావీర్ బాలకృష్ణ,మల్లేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అపార్ ప్రక్రియ పూర్తి చేయాలి

-ఇంచార్జి ఎం ఈ ఓ రామకృష్ణ.



నర్వ మండలం,జనవరి -20 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అపార్ నంబర్ జనరేట్ కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని నర్వ ఇంచార్జి ఎం ఈ ఓ రామకృష్ణ తెలిపారు. మండల కెంద్రము లోని పాఠశాలలను సోమవారం తనిఖీ చేశారు.అనంతరం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల తొ సమీక్ష. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి అపార్ ఐడి నంబరు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు.ముందుగా స్థానిక ప్రైవెటు పాఠశాలలైన ప్రతిబా ఉన్నత పాఠశాల,సూర్య విధ్యా మందిర్,గీతాభారతి పాఠాశాలలను తనిఖీ నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

# బిజెపి మండల అధ్యక్షుడు కి సన్మానం



(ప్రజా జ్యోతి) ప్రతినిధి/ జనవరి/20/2025/

ఈరోజు కృష్ణ గ్రామం లో కొత్తగా కృష్ణ మాగనూరు ఉమ్మడి మండలాలకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియమించబడ్డ శ్రీ నల్లె నరసప్ప కున్సీ గ్రామం వీళ్లకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం బ్రాహ్మణవడి లో బ్రాహ్మణ సమాజం నుండి సన్మానించడం జరిగినది, ఈ సందర్బంగా మాట్లాడిన బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ అమర్ కుమార్ దీక్షిత్ గారు మన కృష్ణ గ్రామం నుండి శ్రీ నాగు రావు గారి బండి యాత్ర, శ్రీ కిషన్ రెడ్డి గారి తెలంగాణ పోరు యాత్ర ఇంకా ఎన్నెన్నో బిజెపి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది, కనుక శ్రీ నర్సప్ప గారు కూడా ఇక్కడ ప్రథమంగా సన్మానం పొంది సమాజం కొరకు దేశం కొరకు భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు తన శాయశక్తుల పని చేయాలని పార్టీలో ఇంకా ఎత్తుగా ఎదగాలని భగవంతుని ప్రార్థించడం ఆయనకు ఆశీర్వదించడం జరిగినది, కార్యక్రమంలో శ్రీ నారాయణ్భట్, శ్రీ నరసింహ చారి జోషి, శ్రీ ఆనంద్ చారి, శ్రీ గిరి ఆచార్, శ్రీనివాస్, డి,క్ కిష్టప్ప, బి శంకరప్ప, కిరప్ప, సుధామ, అమర్ దీక్షిత్ పాల్గొనడం జరిగినది.

# లక్ష డప్పులు-వెయ్యి గొంతులు

-స్టేట్ కోఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి

-డప్పు స్వామి కళాబృందాన్ని సన్మానించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంపతులు

-ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారుల సేవలు మరువలేనివి వెలకట్టలేనివి

-వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వరి కురుమన్న



గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 20:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు-వెయ్యి గొంతులు చైతన్య ప్రచార రథం సోమవారం గద్వాల పట్టణంలోని గంజిపేటకు చేరుకుంది స్టేట్ కోఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి డప్పు స్వామి తన కళాబృందంతో గంజిపేటలోని ప్రజలందరికీ ఏబిసిడి వర్గీకరణపై ఆట పాట మాటల ద్వారా అవగాహన కల్పిస్తూ ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయం ముందు లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహాకళా ప్రదర్శనకు భారీ ఎత్తున తరలిరావాలని ఆటపాట మాటల ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డప్పును కొనుక్కొని హైదరాబాద్ నగర నడిబొడ్డులో మాదిగ దండోరా శబ్దాలు వినిపించాలని పిలుపునిచ్చారు.గద్వాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామేశ్వరి కురుమన్న దంపతులు డప్పు స్వామి కళాబృందం సభ్యులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,కౌన్సిలర్ గంజిపేట శంకర్ ని మరియు ఇతర నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామేశ్వరి కురుమన్న మాట్లాడుతూ..ఎస్సీ మాదిగ ఉప కులాలకు విద్యాపరంగా ఉద్యోగ పరంగా జరుగుతున్న అన్యాయాలను డప్పు స్వామి తన కళాబృందంతో ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.ఏబిసిడి వర్గీకరణసాధించేంతవరకు మావంతుగా ఉద్యమానికి మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.అనంతరం డప్పుల ప్రదర్శనతో బయలుదేరి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,కౌన్సిలర్ గంజిపేట శంకర్,జిల్లా అధ్యక్షులు పోగుల రాజేష్,సీనియర్ నాయకులు అశోక్,కన్న, మాజీ జడ్పిటిసి భాస్కర్, పరశురాముడు,రంజిత్, ఎంసీ నందు,రాజేంద్ర, బైని పరుశరామ్,ఆనంద్, తిమోతి,వంశీ,జమ్మన్న గంజిపేట యువత, ప్రజలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా,పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్






గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక,సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ్ రావు,ఆర్డిఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బడి బయటి పిల్లల గుర్తింపు

నర్వ మండలం,జనవరి -20 (ప్రజా జ్యోతి)



బడి బయటి పిల్లలను గుర్తించేందుకు సీఆర్పీలు సర్వే చేపడుతున్నారు.ఇందులో భాగంగా సోమవారం సీఆర్పీ నర్సిములు నర్వ మండల పరిది లోని జక్కన్నపల్లి గ్రామంలో సర్వే చేపట్టారు.కొన్ని నెలలుగా బడికి వెళ్లకుండా ఉన్న ఇద్దరు విద్యార్థులను గుర్తించారువారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని సూచించారు.బడి బయట పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని సూచించినట్లు నర్సిములు తెలిపారు.ప్రభుత్వ బడులలో చదివె విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించి నాన్నేమైన విద్యను అందించడము తో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్స్,నోట్ పుస్తకాలు,పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నరు.కాబట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల లో చ్చేర్పించాలన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి20:**

నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం( నార్కోటిక్ డ్రగ్స్ )పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్,డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవలే కోస్గి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు.కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.జాబ్ మేళాలలో, యూత్ క్లబ్ ల సమావేశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ ఎన్ లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూలు కళాశాల లిస్ట్ అవుట్ చేసి స్కూలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు పోలీస్ శాఖ తరఫునుండి నిర్వహిస్తున్నామని తెలిపారు.మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిఇఓ గోవిందరాజులు,డిఐఈఓ సుదర్శన్, ఆర్టీవో మేఘా గాంధీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సి సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు.

# జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి







**-బాలిక సాధికారత దిశగా కృషి చేయాలి**

**-భేటీ బచావో బేటి పడావో కు విస్తృత ప్రచారం కల్పించాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ (ప్రజాజ్యోతి జనవరి 20,**

జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం మరియు మిషన్ శక్తి ఆధ్వర్యంలో సోమవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై సమన్వయ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, , అదనపు ఎస్పీ మహేందర్ ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖలతో సమన్వయ ఏర్పాటు చేసుకుని ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో ఆడపిల్లలని స్పృత్తి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షణ పై ప్రజలకు వివరిస్తూ బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. బాలికల మెరుగైన రక్షణలో వారి విద్యను ప్రోత్సహించడంలో లింగ వివక్షతతో కూడిన సెక్స్ ఎంపిక పద్ధతులను నిరోధించడంలో గణనీయమైన కృషి చేసిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడానికి కార్యచరణ ముమ్మరం చేయాలన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, సిడిపిఓ లు, సఖి మహిళా సాధికారత బృందాలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## చెందాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ఈనెల 21 నుండి 24 వరకు అన్ని గ్రామాలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డ్ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలియజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరిగే విధంగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,ప్రజలు ఆందోళన చెందకుండా వచ్చిన అధికారులకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందజేయడం జరుగుతుంది.కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.గ్రామసభల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యానికి తావు లేకుండా జాగ్రత్తగా ప్రక్రియను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి ఆపోహాలకు తావు లేకుండా ప్రజల నుండి సజావుగా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.

# యం బి ఒలివ చర్చిలో ధ్యాన మహొత్సవాలు

**- ఎం బి ఒలివ చర్చ్ పాస్టర్ రెవ.ఎస్ ఎం జాన్ పాస్టర్**

**వనపర్తి, జనవరి 20 (ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలానగర్ ఒలీవ ఎంబి చర్చి గ్రౌండ్లో సోమవారం ప్రార్థనల సభ వాల్ పోస్టర్లు, పాంప్లెట్లను పాస్టర్ రెవ. ఎస్ ఎం జాన్ పాస్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. చర్చిలో జనవరి 28, 29, 30 తేదీలలో ధ్యాన మహొత్సవ కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు జరుగుతాయని పాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చర్చి చైర్మన్ సుకన్య మాట్లాడుతూ.. ధ్యాన సభలకు వనపర్తి జిల్లా, పట్టణ ప్రజలందరూ వచ్చి యేసు ప్రభు దీవెనలను పొందాలని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దైవజనులు శ్రీకాంత్, దైవజనులు రవి, దైవజనులు అజయ్, దైవజనురాలు సుజీవ కుమారి, దైవజనులు వెంకటేష్, ఎం బి ఒలివ చర్చి పెద్దలు అమృత్ సాగర్, రోనాల్డ్, కళానందం, విద్యాసాగర్, జయానందం రేణుక తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులకు రోడ్ సేఫ్టీపై అవగాహన

**నర్వ మండలం,జనవరి -20 (ప్రజా జ్యోతి)**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం వాహనదారులకు రోడ్ సేఫ్టీ,సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించడం వల్ల ప్రయోజనాల గురించి వివరించారు.నర్వ మండల పరిది లోని రాంపూర్ గెట్ దగ్గర ఎస్సై కురుమయ్య,పోలీసు అధికారులు వాహనదారులకు అవగాహన కల్పించరు.బైకు నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పక హెల్మెట్ ను ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపితే జరిగే ప్రమాదాలు నష్టాల గురించి అర్థమయ్యే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,రాంపూర్,కుమార్ లింగంపల్లి గ్రామాల వాహనదారులు,గ్రామ ప్రజలు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యను పెంపొందించాలి

**-మండల విద్యాధికారి మేడంమోహన్**



మెదక్ (ప్రజాజ్యోతి )

హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి మధుమోహన్ ఆధ్వర్యంలో సోమవారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ ,నాగులు మీరా సమక్షంలో అన్ని యూనియన్ల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల తో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు ,ఇందులో భాగంగా మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో గుణాత్మక విద్యను పెంపొందించడానికి విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడానికి మండల స్థాయిలో విషయాల వారీగా పోటీ కార్యక్రమాలను ఫిబ్రవరి 14 నిర్వహించాలని చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగులో చదవడం,రాయడం ,ఇంగ్లీషులో చదవడం ,రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలపై ఒలంపియాడ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడం ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనేలా నిర్వహించాలని తీర్మానించారు.

## జనవరి 23న మెగా జాబ్ మేళా

**-టిజి ఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్**



జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )

సోమవారం టిజి ఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్ సమావేశంలో మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ మంత్రి వర్యులు, మాజీ ఎమ్మెల్సీ దివంగత ముహమ్మద్ ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థం, ఒక గ్రాండ్ మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుందని అన్నారు. జనవరి 23న జహీరాబాద్‌లో ఈ కార్యక్రమం గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టిజి ఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని డెక్కన్ బ్లాస్టర్ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్, మనన్ ఖాన్, పర్య వేక్షిస్తారు. ఇందులో 100 పైగా కంపెనీస్ పాల్గొంటాయి. అన్ని రకాల కంపెనీలు ఎక్కువగా పాల్గొంటున్నాయి మరియు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫార్మా, వ్యవసాయం, అకౌంటెంట్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ ఉద్యోగాలు, అమ్మకాల ఉద్యోగాలు, ఫార్మసీ వంటి అన్ని ప్రొఫెషనల్ కోర్సులు, లాజిస్టిక్స్ ఉద్యోగాలు, కార్ డ్రైవర్ ఉద్యోగాలు, ఎక్కువ కంపెనీలు ఆఫర్ లెటర్ తో పాల్గొన బోతున్నాయి.

# ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్





**-గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన కలెక్టర్, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాబితా చదివి వినిపించి తుది జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





**-అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

అల్లాదుర్గం జనవరి 20 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్ని తుంగలో తొక్కి రైతులను దగా చేసిన పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అల్లాదుర్గంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను రైతులను వంచిందని, 6 గ్యారంటీలు ప్రకటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల మాటలు నీటి మూటల వలె తేలిపోయాయని విమర్శించారు . బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ షరతులు లేకుండా రైతులకు 10,000 ఇస్తే అధికారంలోకి వస్తే పదిహేను వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా ఇవ్వక దగా చేసిందని దుయ్యబట్టారు. రుణమాఫీ చేసామని కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఏ గ్రామంలో కూడా పూర్తిగా రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. ప్రతి మహిళలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడికెళ్లాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని రైతులకు వెంటనే రైతు భరోసా 15000 ఖాతాలో వేయాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, సాయి కుమార్, డిబి నాగభూషణం,అల్లాదుర్గం, టేక్మాల్, వట్టిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, భక్తుల వీరప్ప, వీరారెడ్డి, మాజీ సర్పంచ్లు పురం అధ్యక్షులు అంజి యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ సర్పంచులు బేతయ్య, సుభాష్, లక్ష్మయ్య, నాయకులు ప్రకాష్, కృష్ణ గౌడ్, నవీన్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామ గౌడ్, సాయి కుమార్, మోహన్ రాథోడ్, పవన్, చాపల వెంకటేశం, లతీఫ్ తదితరులున్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది.

**-మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం**

అల్లాదుర్గం జనవరి 20 (ప్రజాజ్యోతి)



అల్లాదుర్గం.. క్రీడలతో శరీరక దారుఢ్యం, తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బసన్న గారి బాల కిషన్ లు అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని గత వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా అల్లాదుర్గం క్రికెట్ జట్టు, విన్నర్ కాగా జోగుపేట టీం రన్నర్ ఆఫ్ గా నిలిచింది. మొదటి బహుమతి పదిహేను వేల తోపాటు ట్రోఫీని అల్లాదుర్గం జట్టుకు, బలరాం అందించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. తనకు నచ్చిన ఆటలో అంకిత భావంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. మారుతున్న జీవన విధానంలో క్రీడలు చాలా అవసరమని ఆరోగ్యానికి ఎంతో మేలు ఉంటుందని, గెలుపు ఓటమిలు సహజమని స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**-మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్





రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీని పటిష్టత కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.. సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ సంజీవరెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ వారితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బూత్ స్థాయి వరకు భారతీయ జనతా పార్టీని పటిష్ట పరచాలని సూచించారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక స్థానాలను గెలుపొందేలా కృషి చేయాలి అన్నారు.. భారతదేశ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని .. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రజలందరికీ వివరించాలని పిలుపునిచ్చారు......

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





**-సంగుపేట బ్రిడ్జిపై నుంచి కిందపడ్డ బండల లారీ**

**-లారీ ముందు భాగంలో ఇరుక్కున్న డ్రైవర్**

**-కేబిన్ నుంచి బయటికి తీసిన హోంగార్డ్ శ్రీశైలం**

అందోలు, జనవరి20 (ప్రజాజ్యోతి):

నాందేడ్ ఆకోలా జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బండల లోడ్ తో ఉన్న లారీ కర్నూలు జిల్లా బేతం చెరువు నుంచి హైదరాబాద్ మీదుగా రాజస్థాన్ వెళుతుండగా అందోల్ మండలం సంగుపేట వద్దకు రాగానే జాతీయ రహదా రిపై ఉన్న వంతెనపై నుంచి అదుపుతప్పి కింద పడింది. లారీకి సంబంధించిన టైర్లు మొత్తం బ్రిడ్జిపై ఉండిపోయాయి. లారీ నుజ్జు నుజ్జు అయ్యింది. లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో లారీ డ్రైవర్ షకీర్ సుమారు 3 గంటల పాటు లారీ కేబిన్ ముందు భాగంలో ఇరుక్కుని పెద్దగా అరుపులు పెట్టాడు. క్లీనర్ ధర్మేందర్ సింగ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం విషయం తెలుకున్న జోగిపేట ఎస్ఐ పి. పాండు పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. లారీలో ఇరుక్కున్న డ్రైవర్ షకీర్ ను హోమ్ గార్డు శ్రీశైలం బయటకు లాగి తన భుజంపై మోసుకుంటూ అంబు లెన్స్ లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్, క్లీనర్లకు వైద్య చికిత్సలు చేసి మెరుగైన చికిత్సల కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీశైలం శివ మాలతో ఉన్నప్పటికీ డ్రైవర్ ను బయటకు తీయడంలో చేసిన సహాయక చర్యలపై అక్కడున్న వారు అభినందించారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-102. దరఖాస్తులు స్వీకరణ**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి )



ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారులు కృషిచేసి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి-38 , ఇందిరమ్మ ఇండ్లు-11, రుణమాఫీ-03 రేషన్ కార్డుల కొరకు-10, ఇతర సమస్యలు -40 సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డిఒ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించండి

**-సిఐలు ఎస్సైలకు సూచించిన ఎస్పీ**



మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ).

ప్రజావాణి లో వచ్చే ఆర్జీలను పరిశీలించి వారి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సిఐలు ఎస్ఐలకు సూచించారు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన ఆయన వివిధ సర్కిల్ సిఐలు ఎస్ఐలకు సూచనలు చేశారు ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు కృషి చేయాలని అన్నారు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## రంగనాయక సాగర్ ప్రాజెక్టుపై అవినీతి

**-వర్కింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంకర్ .మధు**



చిన్నకోడూర్, జనవరి20(ప్రజా జ్యోతి):

రంగనాయక సాగర్ నీటి విడుదలపై మాజీ మంత్రి ఎమ్మెల్యే ,తన్నీరు హరీష్ రావు అనుచరులతో రంగనాయక సాగర్ నీటి విడుదలపై ఘనత.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దక్కుతుందని తప్పుడు ప్రచారాలకు తెరపెట్టడం సరికాదన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు అంకర్ మధు మాట్లాడుతూ నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిలలో గెజిటెడ్ నోటీస్ పేషెంట్ వచ్చిన తరువాత ఏ విధంగా భూమిని కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. కేవలం మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు. తన స్వార్థం కోసం మాత్రమే రైతులను పేరు చెప్పుకొని రాజకీయాలకు వస్తున్నారని మండిపడ్డారు . హరీష్ రావు కొనుగోలు చేసిన భూమి కంటే ఎక్కువ భూమి ఎలా తన ఫామ్ .హౌస్ .లోఉంటుందని.రైతులను బెదిరించి అధికారులను ఒత్తిడి చేసి తన పేరు మీదికి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు.త్వరలోనే ఎమ్మెల్యే హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన భూదంద మొత్తం బయటికి వస్తాయి విచారణ పూర్తయిన వెంటనే జైలుకు పోవడం ఖాయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె. రాజు ,వర్కింగ్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మిట్టపల్లి. మహేష్ మండల సీనియర్ నాయకులు పాతూరు.భూమిరెడ్డి, బచ్చ. ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా

**-ఒలపు నారాయణ నియామకం**

**తొగుట జనవరి20 (ప్రజా జ్యోతి):**



మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు ఆక్కం స్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతున కమిటీ అధ్యక్షులుగా నియమించారు నియామక పత్రాన్ని మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ ఒలపు నారాయణ కి అందజేశారు. ఓలపు నారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజలోకి తీసికెళ్ళి పార్టీ బోలోపోతానికి కృషి చేస్తానని తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజ్జనబోయినా రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్డే కిష్టయ్య, పంది రాజు,మహ్మద్ షఫీ,స్వామి చరణ్ ,బాలకృష్ణ నాయకులు మిద్దె లక్ష్మణ్,నర్సింలు, కాలేపు శేఖర్,తిపరమైన స్వామి,పిట్ల స్వామి,కార్యకర్తలు తదితరాలు పాల్గొన్నారు.

## వెంకట్రావు పేటలో బుధవారం రోజున గ్రామసభ

**తొగుట జనవరి20( ప్రజా జ్యోతి ):**



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వేంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 22 వ తేదీ బుధవారం నాడు ఉదయం 8.30 గంటలకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించబడును.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితాను గ్రామ సభలో ఆమోదించి జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు పంపించబడును. కావున గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, అధికారులు,అనధికారులు పాల్గొని ఇట్టి గ్రామసభను విజయవంతం చేయగలరనీ గ్రామ పంచాయతీ కార్యదర్శి S .రవీందర్ తెలిపారు.

## పశువైద్య శిభిరం విజయవంతం



**తొగుట జనవరి20 (ప్రజా జ్యోతి):**

మండలంలోని వెంకటరావుపేటలో పశుగణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా గోపాలమిత్రుల సహకారంతో సోమవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతమైందని తొగుట పశువైద్యులు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 18-పశువులకు గర్భని నిర్ధారణ పరీక్షలు 6-పశు వులకు గర్భధారణ టీకాలు 4-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 16-పశువులకు సాధారణ చికిత్సలు 27-దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను ఉచిత పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, వి ఏ శ్రీనివాస్ పురుషోత్తం గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్ గోపాలమిత్ర వాజీద్ పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి









**-పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.....**

**-నూతన 108 ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.. ...**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజరాన్ పల్లిలో సీసీ రోడ్డులకు శంకుస్థాపనపెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అంబులెన్స్ ను ప్రారంభించడంతోపాటు ఉత్తులూరులో పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించారు.పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసిన అనంతరం రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా పాలన ద్వారా అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చేస్తామని ప్రజలందరూ గవర్నమెంట్ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. విద్యారంగానికి



ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మౌలిక వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారుఅన్ని రంగాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ , ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ,మండల విద్యాధికారి వెంకటేశం, పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ,మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అవుసుల భవాని,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారా గౌడ్, దాచ సంగమేశ్వర్, పేట పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి,హరికిషన్ , కుంట్ల రా కుంట్ల రాములు ,విట్టల్ రెడ్డి, అనంతరావు.. అంజిరెడ్డి.. భాను గౌడ్. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.......

## ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**- బిజెపి ఓబిసి విభాగం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి**

**జగదేవపూర్:జనవరి20(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయస్సును పెంచే ఆలోచన తక్షణమే విరమించుకోవాలని నిరుద్యోగుల జీవితాలలో కొత్త వెలుగులు నింపే విధంగా ఉద్యోగ కల్పన చేయాలని బిజెపి ఓబిసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం జగదేవపూర్ లో విలేకరుల తో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల 58 సంవత్సరాలు ఉన్న వయసును 61 సంవత్సరాలకు పెంచారని మరి ఈ ప్రభుత్వం కూడా 61 సంవత్సరాలను 63 సంవత్సరాలకు పెంచాలని ఆలోచించడం సమంజసం కాదని తెలియజేశారు. ఈ విధంగానే వచ్చే ప్రభుత్వం కూడా 63ని, 67, 70 సంవత్సరాలుగా పెంచుకుంటూ పోతే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎప్పుడు వస్తాయని నిలదీశారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఈ విధమైనటువంటి నిర్ణయాలు నిరుద్యోగులకు శాపంగా మారుతుంది అన్నారు. ప్రగతి అంటే విద్య వైద్యం వ్యవసాయం పరిశ్రమల అభివృద్ధి ఉద్యోగ కల్పన సంపద సృష్టి వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థికపరమైన ప్రయోజనాలను ఇవ్వడంలో వెనుకంజ వేయడం మంచిది కాదని ఒక్కొక్క ఉద్యోగి సుమారు 30 సంవత్సరాలుగా చేసిన వారి సేవలను గుర్తించి వెంటనే ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు పెంపు ఆలోచనను వెంటనే విరమించుకొని నిరుద్యోగులకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# టీచర్లపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలి

-హెచ్ఎం రాములుపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి

-ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

-ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

జగదేవపూర్, జనవరి 20(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపూర్ లో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్ర మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ఖ%. రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. పాఠశాలలో ఓఅరాచక శక్తుల జోక్యం పట్ల కఠినంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరడం జరిగింది. గత నెల 21 న సాయంత్రం పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న క్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాములు మోకాలు పొరపాటున అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే కారణంతో అదే నెల 23న ఉదయం 11 గంటల సమయంలో పాఠశాలతో ఏమాత్రం సంబంధంలేని భక్తుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులు సుమారు 50 మంది స్కూలులోకి చొరబడి హెచ్ ఎం రాములు పై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించటంతో పాటు విచక్షణ రహితంగా కొట్టారు అని తెలిపారు. ఆయన వేసుకున్న బట్టలను చింపి వేసారని పేర్కొన్నారు ఆ విద్యార్థి కాళు మొక్కించి అవమానించారని వివరించారు. ప్రధానోపాధ్యాయుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్ అంతా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. దాడి జరిగిన రోజు ప్రధానోపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారని దాడి చేసిన వారు బెదిరించి ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకునేటట్లు చేశారని తెలిపారు. ఆ




తర్వాత హెచ్ఎం రాములు తనకు జరిగిన అవమానాన్ని సహించలేక ధైర్యం కూడగట్టుకొని తిరిగి గత నెల 29న పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కానీ నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంను భగ్నం చేస్తున్నాయని తెలిపారు. కనుక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగదేవపూర మండలంలోని మునిగడప, చాట్లపల్లి వట్టిపల్లి, అంతాయ గూడ, బస్వాపూర్, బీజీ వెంకటాపూర్, నబి నగర్ ,పలుగుగడ్డ, జడ్.పి.హెచ్.ఎస్ వట్టిపల్లి, ఎంపీపీ ఎస్ తిమ్మాపూర్, అనంతసాగర్ కొత్తపేట ధర్మారం మొదలగు గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కృష్ణ శ్రీశైలం రాములు ప్రభాకర్ నర్సింహులు కిరణ్ శివకేశవులు ,భాస్కర్ యజ్ఞ జ్యోతి మౌనిక అనురాధ శ్రీనివాస్ రెడ్డి స్వామి బాలరాజు ఆస్మా భార్గవి ఇట్టి నిరసన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సరోజ శ్రీనివాస్,మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మార్కండేయ స్వామి జీవితచరిత్ర దేశవ్యాప్తం చేసిన

-చిలుక నర్సప్ప గురుస్వామిని సన్మానించిన రామకోటి సంస్థ

-18 సంవత్సరాల నిర్విరామ కృషి అమోఘం: రామకోటి రామరాజు



రాయపోల్ జనవరి 20 ప్రజా జ్యోతి

మనదేశ హిందూ సాంస్కృతిక, సాంప్రదాయాలు మర్చిపోవొద్దు అంటూ భారతదేశం అంతా పర్యటించి సోమవారం నాడు గజ్వేల్ కు చేరుకున్న శుభ సందర్భంగా శ్రీ చిలుక నర్సప్ప గురుస్వామిని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సీతారాముల చిత్రం పటంతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలనుండి మార్కండేయ మాల దీక్షను భారతదేశమంతా వ్యాప్తిచేసి, మార్కండేయ జీవిత చరిత్రను వివరిస్తూ ప్రతి వ్యక్తిలో భక్తిభావం నింపుతూ లక్షలకు పైగా మాలలు స్వీకరింపజేసిన చిలుక నర్సప్ప ధన్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు సుధాకర్ పాల్గొన్నారు.

# కొండపోచమ్మకు భక్తుల బారులు







- కొమురవెల్లి టు కొండపోచమ్మకు
- వేల సంఖ్యలో భక్తుల తాకిడి
- ఒడిబియ్యం పోసేందుకు మహిళ భక్తుల పోటీ
- ఎస్ఐ చంద్రమోహన్ ఆద్వర్యంలో బందోబస్తు
- అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్జి శ్రావణి

జగదేవపూర్:జనవరి20(ప్రజాజ్యోతి)

మండలంలోని తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కొండపోచమ్మ జాతర సోమవారం ఘనంగా ప్రారంభమైంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. జిల్లా ఒకటోవ సెషన్ జడ్జి శ్రావణి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి ప్రసాదం అందించి సన్మానించారు. కొండపోచమ్మకు కోటొక్క మొక్కులు కొండ పోచమ్మకు వచ్చే భక్తులు కొత్త కొండల్లో నైవేద్యం వండి బోనాన్ని తయారు చేశారు. అనంతరం మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య నృత్యం చేస్తూ అమ్మవారికి సమర్పించారు. అలాగే తల్లి పోచమ్మకి ఒడిబియ్యం పోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. శివసత్తుల శిగాలు, పోతరాజుల వృత్యాలతో ఆలయ ప్రాంగణం జన సంద్రంగా మారింది. పోలీసులు దగ్గర ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ ఈఓ రవి కుమార్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. కొమురవెల్లి టు కొండపోచమ్మ భక్తులు కొమరవెల్లి నుంచి భారీ వాహనాలతో కొండపోచమ్మకు బయలుదేరారు. మధ్యాహ్నం నుంచి బారులు తీరడంతో రహదారి అంతా వాహనాలతో కిక్కిరిసిపోయింది. మల్లన్న ఆలయం వద్ద పెద్ద పట్నం, అగ్నిగుండాలు పూర్తిచేసుకుని భక్తులు వాహనాల్లో సాయంత్రం కొండపోచమ్మకు తరలివచ్చారు. ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా చెక్ పోస్టుల ద్వారా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా కృష్ణ సింధూర నేత్ర వైద్య కేంద్రం ఐదో వార్షికోత్సవ వేడుకలు






సిద్దిపేట ప్రజాజ్యోతి:

సిద్దిపేట సమీపంలోని నాగుల బండ వద్ద ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం ( కృష్ణ సింధూర నేత్ర వైద్య కేంద్రం) ప్రారంభించి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం ( కృష్ణ సింధూర నేత్ర వైద్య కేంద్రం) ఘనంగా 5 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ చెర్మన్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్, ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ ఛాంపియన్ మిలింద్ నాయక్, ఐఎంఎ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, ఐఎంఎ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సంతోష్ , ప్రముఖ వైద్యులు డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ సంతోష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు భవిలో పడి వ్యక్తి మృతి.

మోమిన్ పేట జనవరి 20 (ప్రజా జ్యోతి)





మోమిన్ పేట మండల కేంద్రానికి చెందిన గజ్జల శివ శంకర్ తండ్రి సుదర్శన్ గౌడ్ వయసు 28 సంవత్సరాలు తేదీ 19 .01.2025 నాడు పొలం దగ్గరకు వెళ్ళి వస్తానని ఇంట్లో వాళ్లకు చెప్పి వెళ్ళినాడు ఆరోజు ఇంటికి తిరిగి రానందున అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు పొలం దగ్గరకు వెళ్ళగా భావి వద్ద అతనికి సంబంధించిన చెప్పులు కనబడ్డాయి మరియు అతను బావిలో జారిపడినట్లు ఆనవాళ్లు కూడా ఉండడం తో మృతుడి కోసం బావిలో వెతకగా అతని శవం బావిలో లభించింది ఈ బావి కాస్లా బాద్ గ్రామ శివారులో సర్వే నంబర్ 128 లో కలదు ఈ బావి పిర్యాదు దరుడి యొక్క వ్యవసాయ బావి అని మోమిన్ పేట పోలీస్ వారు తెలియ జేశారు ఫిర్యాది: గజ్జల సుదర్శన్ గౌడ్ సన్నాఫ్ శ్రీశైలం గౌడ్, వయసు: 56, సంవత్సరాలు, నివాసము :మోమిన్పేట్ విలేజ్ మండల్. మృతుడు: గజ్జల శివశంకర్ సన్నాఫ్ సుదర్శన్ గౌడ్, వయసు 28 సంవత్సరాలు మృతుడు తేదీ 19 ఒకటి 2025 నాడు పొలం దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో చెప్పి వెళ్ళినాడు ఆరోజు తిరిగి ఇంటికి రాలేదు అనుమానం వచ్చి ఉదయం ఫిర్యాది మరియు అతని కుటుంబ సభ్యులతో పాటు పొలం దగ్గరికి వెళ్ళగా భావి వద్ద అతనికి సంబంధించిన చెప్పులు కనబడ్డాయి మరియు అతను బావిలో జారిపడిపోయినట్టుగా ఆనవాళ్లు కూడా ఉండడంతో మృతుడు శరీరం కోసం బావిలో వెతకగా అతని యొక్క శవం బావిలో లభించింది ఈ బావి కాస్ట బాద్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 128 లో కలదు ఈ అగ్రికల్చర్ బావి ఫిర్యాదుదారి యొక్క అగ్రికల్చర్ బావి

## హిందూ ఏక్తా శోభాయాత్ర

బొంరాస్ పెట్ జనవరి 20 ప్రజజ్యోతి:

బొంరాస్ పెట్ మండల పరిధిలోని యువకులు మరియు మండల నాయకుల సహకారంతో అయోధ్యలోని రామ మందిరం నిర్మాణం సంవత్సర పూర్తి కావడంతో హిందూ ఏక్తా శోభాయాత్ర పేరుతో హిందువులను ఏకం చేసే కార్యక్రమం జనవరి 22 బుధవారం రోజు చేపట్టనున్నట్లు రాజేందర్ నాయక్ ఈ కార్యక్రమ నిర్వహణ భాగంలో శోభయాత్ర సాలిడాంపూర్ హనుమాన్ మందిరం నుండి బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి హిందూ బంధువులు విజయవంతం చేయగలరని తెలిపారు.

## తొగుట మండలంలోని ఆరు గ్రామాలకు 67 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం







**- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

తొగుట జనవరి20 (ప్రజా జ్యోతి ):

దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం తొగుట మండలంలోని ఆరు గ్రామాలలో 67 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చందాపూర్ గ్రామానికి 10 లక్షలు, ఎల్లారెడ్డిపేటకు 10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లికి 15 లక్షలు, బండారుపల్లికి 10 లక్షలు, ఘనపూర్ కు 10 లక్షలు, జెప్తిలింగారెడ్డిపల్లి కి 12 లక్షలు నిధులతో పనులు ప్రారంభించామని, నియోజవర్గలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తానని, పల్లెలలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం పని చేస్తానని తెలిపారు. గత పదేళ్ల కాలంలో దుబ్బాక నియోజకవరాన్ని పూర్తిగా వెనుకబాటుకు గిరిచేశారని, దుబ్బాక కు వచ్చే నిధులఎన్నిటిని సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల కు తరలించి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో నే దుబ్బాక నియోజకవర్గానికి సుమారు 40 కోట్ల నిధులు మంజూరు చేయించుకొని దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ల సహకారంతో%న% రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేశామని ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, చిలివేరి రాం రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలమల్లు, గంటా రవీందర్, యెన్నం భూపాల్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్, చందా సత్తయ్య. కుంభం బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగాల కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని ప్రేమించిందని తల్లిదండ్రులు మందలించడంతో మహిళ ఆత్మహత్య

రాయపోల్ జనవరి 20 ప్రజా జ్యోతి





వివాహం జరిగిన వ్యక్తిని ప్రేమించిందని తల్లిదండ్రులు మందలించడంతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన గుండారం అంజలి(20) అదే గ్రామానికి చెందిన అయ్యాగల్ల నాగరాజు తో ప్రేమలో పడి మూడు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి వివాహం చేసుకున్నారు. అప్పటికే నాగరాజుకి వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంజలి తల్లిదండ్రులు కూతురు కనిపించడం లేదని రాయపోల్ పోలీస్ స్టేషన్ లో యువతి కనపడడం లేదని కేసు నమోదు చేశారు.కొద్ది రోజుల తర్వాత అంజలి నాగరాజు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. గ్రామస్తులు కుటుంబ సమక్షంలో ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చి ఎవరింటికి వారిని పంపించారు. దానితో సమస్య సద్దుమణిగింది. ఇటీవల మళ్ళీ అంజలి నాగరాజు తో ఫోన్ మాట్లాడుతుందని కుటుంబ సభ్యులకు తెలియడంతో అంజలిని మందలించారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పొలం వద్దకు అంజలి కూడా పనికి వెళ్ళింది. అంజలి మధ్యాహ్నం భోజనం చేయడానికి అని ఇంటికి వచ్చింది. కుటుంబ సభ్యులు మందలించడంతో తీవ్ర మనస్థాపానికి గురి చెందిన అంజలి మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తిరిగి పొలం వద్దకు రావడంలేదని అనుమానంతో కుటుంబ సభ్యులు అంజలికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానంతో అదే గ్రామంలో ఉంటున్న అంజలి సోదరికి ఫోన్ చేయగా ఆమె వచ్చి చూసేసరికి అంజలి ఇంట్లో ఉరివేసుకుంది. వెంటనే తల్లిదండ్రులకు విషయం తెలుపగా వచ్చి చూసేసరికి అప్పటికే అంజలి మృతి చెందింది. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

రాయపోల్ జనవరి 20 ప్రజా జ్యోతి.



మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు దయ్యాల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మృతుని అంత్యక్రియలకు గాను గ్రామ సెక్రెటరీ శివకుమార్ రూ.10 వేలు, మాజీ వార్డు మెంబర్స్ రూ.5 వేలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి రూ.2 వేలు, గ్రామానికి చెందిన పలువురు తమరికి తోచిన సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.సఫాయి కార్మికుడిగా సేవలందించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషిచేసిన మృతుడు నరసయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునేవారు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలన్నారు.

# ఆడపిల్ల వివాహానికి పెద్దన్నయ్యగా సీఎం రేవంత్ రెడ్డి





**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**-కోటి 10లక్షల విలువ గల చెక్కుల పంపిణీ చేశాం**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూర్ జనవరి 20 ప్రజా జ్యోతి :-**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు చెందిన ఆడపడుచుల వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాండూరు పట్టణానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు రూ.1కోటి ,10 లక్షల12 వేల ,760 రూపాయల విలువ చేసే కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన ఆడపడుచుల వివాహానికి పెద్దన్నయ్యగా సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలకు పెద్దపెట్ట వేసిన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలతో ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన





**-కరన్ కోట్ లో నేత్ర వైద్య శిఖరాన్ని ప్రారంభించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు జనవరి 20 ప్రజా జ్యోతి:-**

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. సోమవారం రోజు తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామీణ ప్రజలు ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని చెప్పారు , అందివచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన లొంక నర్సిములు ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శరన్ బసప్ప , కరన్ కోట్ మాజీ ఎంపిటిసి రాజు కుమార్, శివకుమార్ కాంగ్రెస్ నాయకులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణంతో ఎన్నో ఏళ్ల కళ నిజం కానుంది



**-వంతెన నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**-పనులను పరిశీలించిన**

**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు జనవరి 20 ప్రజా జ్యోతి :-**

వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. తాండూరు మండలం బెల్కటూర్ వద్ద నిర్మాణం దశలో ఉన్న వంతెన నిర్మాణ పనులను సోమవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని నాణ్యతలో లోపం ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఎన్నో ఏండ్ల కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3.70 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు.ఈ వంతెన నిర్మణంతో కరణ్ కోట్,బెల్కటూర్,చంద్రవంచ చిట్టిఘణాపూర్, ఓగిపూర్ గ్రామాలతో పాటు సరిహద్దు గల కర్ణాటక ప్రాంతానికి రాకపోకలు సులువుగా ఉంటాయన్నారు. నిర్మాణం పనులను వేగవంతం చేసి వచ్చే వర్షాకాలంలోగా వంతెన పనులు పూర్తికానుందని చెప్పారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు, పలు శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం



**తాండూర్ జనవరి 20ప్రజా జ్యోతి :-**

తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కటయ్ శాంతమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శాంతమ్మ అంత్యక్రియల కోసం స్వయంగా సహాయం అందించేందుకు అందుబాటులో లేకపోయినప్పటి ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యల ద్వారా తన వంతు సహాయంగా రూ 5000 వేల రూపాయలను అందజేసినట్లు సభ్యులు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు ఉన్నారు.

# పట్టణ అభివృద్ధికి భాగస్వామ్యం కావడం గర్వకారణంగా వుంది..

**- చివరి కౌన్సిల్ సమావేశంలో చైర్మన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు**



**పరిగి, జనవరి 20 (ప్రజాజ్యోతి):**

పరిగి మున్సిపల్ కార్పొరేషన్ చివరి కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తోపాటు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్లు అలాగే కో ఆప్షన్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాల్లో పరిగి పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, అదేవిధంగా ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా తీసుకున్న నిర్ణయాలలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా భావిస్తున్నామని, ప్రజా సేవలో పదవులు వున్న లేకున్న ఎల్లప్పుడు అందుబాటులో వుంటామని వారు తేలిపారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధి లో తోడ్పాటునిచ్చిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మాకు ఎల్లపుడూ అండగా ఉన్న పట్టణ ప్రజలందరికీ, సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషన్ వెంకటయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలు గుర్తింపుకు సర్వే ఎంఈవో ఎన్. శ్రీనివాస్

సిర్గాపూర్ జనవరి 20(ప్రజాజ్యోతి):

సిర్గాపూర్ మండలం, మండల పరిధిలోని గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించేందుకు సర్వే జరుపుతున్నట్లు ఎంఈవో నాగారం శ్రీనివాస్ సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని సీఆర్పీలు శివకుమార్, శోభ, ప్రకాష్, క్రాంతి వారి క్లస్టర్ పరిధి గ్రామాల్లో సర్వే కొనసాగిస్తున్నారని చెప్పారు. 100% అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు సర్వేకు సహకరించాలని కోరారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన: ఎస్సై వెంకట్ రెడ్డి



సిర్గాపూర్ జనవరి 20(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సై వెంకట్ రెడ్డి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...సైబర్ నేరగాళ్ళు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు కావాలని చెప్పి ఫోను చేసి మోసం చేస్తారు. మేము మీ సమీప బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని, మీ అకౌంట్ హెూల్డ్ లో ఉంది రిన్వాల్ చెయ్యాల్సి ఉందని, మీ యొక్క ఎటిఎం పిన్, ఆధార్ ఓటీపీ చెప్పాలని అడుగుతారు, ఎవ్వరికి చెప్పకూడదని, బ్యాంక్ నుండి ఎప్పటికి రాదని ఒకవేళ వస్తే సమీప బ్యాంకు సంప్రదిస్తామని చెప్పి సమాధానం ఇవ్వలన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్లపై స్పందించకూడదని తెలిపారు. సైబర్ నేరగాళ్ళ బారిన అధిక సంఖ్యలో విద్యార్థులే మోసపోతున్నారని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

## సన్నరకం యూరియా అందుబాటులో వుంది:పిఎసిస్ చెర్మాన్ నర్సిమలు



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి20:

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో పి.ఎ.సి.ఎస్.చెర్మాన్ జి.నర్సిములు గారి అధ్వర్యంలో పి.ఎ.సి.ఎస్. ధమగన్ పూర్ సంఘం నందు 2025-2026 యసంగి సీజన్ కు గాను 20.250 మెట్రిక్ టన్ను సన్నరకం యూరియా అందుబాటులో ఉంది అని ఒక ప్రకటనలో తెలిపారు.బస్తకు అమౌంట్ 266.50/-కావల్సిన రైతులు పి.ఎ.సి.ఎస్. దమగన్ పూర్ సంఘం సెక్రెటరీ ఎన్.భాస్కర్ గౌడ్ ను సంప్రదించగలరని కోరారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఆందోళన









-కళశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన

-ఆగ్రహానికి గురైన విద్యార్థులు కళాశాలకు తాళం

-విద్యార్థి సంఘాల మద్దతు

తాండూర్ జనవరి 20 ప్రజా జ్యోతి :-

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఫీజుల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. గత రెండు నెలలుగా తరగతులు నిర్వహించడం లేదంటూ సోమవారం రోజు తాండూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలకు వచ్చిన విద్యార్థులు తరగతులు కొనసాగించాలని యాజమాన్యాన్ని కోరినప్పటికీ పట్టించుకోక పోవడంతో అగ్రహానికి గురైన విద్యార్థి సంఘాలు విద్యార్థులు కళాశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. కళాశాల కరస్పాండెంట్‌గా కొనసాగుతున్న మల్లేశం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే కళాశాలలో తరగతులు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ మొదటి సంవత్సరంతో పాటు ద్వితీయ సంవత్సరం, తృతీయ సంవత్సరం విద్యార్థులు సుమారు 300 మంది విద్యార్థుల వరకు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గత యేడాది నవంబర్‌లో పరీక్షలు జరిగాయని అప్పటి నుంచి అరకొర తరగతులు నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. గత రెండు నెలలుగా ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. యజమాన్యం నిర్వాకం పట్ల విసుగు చెందిన విద్యార్థులు కళాశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. తరగతులు నిర్వహించకపోవడంతో అద్యాపకులను, నిర్వహకులను, కరస్పాండెంట్‌ను కోరినా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అద్యాపకులకు వేతనాలు చెల్లించకపోవడంతోనే ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని తెలిపారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం రాలేదన్నారు. చదువులు చెప్పకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం అడోద్దని వేడుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. విద్యార్థుల ఆందోళనకు బీసీ జేఏసీ టౌన్ ప్రెసిడెంట్ సాయి, తదితరులు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వం స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా స్కాలర్ షిప్ రాకపోవడంతోనే కళశాలను కొనసాగించలేని పరిస్థితిలో యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది. ఇటి కళాశాలలో ఎంతోమంది పేద విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నట్లు సమాచారం.

# పరిగి మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా





-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, జనవరి 20 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన చివరి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పరిగి మున్సిపాలిటీకి ఐదు సంవత్సరాల నుంచి పాలన అందించిన చైర్మన్ లకు అలాగే కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ తమ సేవలు ప్రజా శ్రేయస్సు కోసం భవిష్యత్తులో కూడా ఉండాలని తెలియజేశారు. అనంతరం పరిగి మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పని చేస్తున్నాం అని, ఇప్పటికే నీటి వసతులను 15 కోట్లు, వార్డులలో సిసి రోడ్లు అలాగే 5 కోట్ల రూపాయలతో నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరింత మున్సిపల్ పరిధి నీ పెంచడం జరుగుతుంది అని తెలుపుతూ అదేవిధంగా రైతులకు ఎకరాకు 6000 రూపాయల ప్రకారం రైతు భరోసా క్రింద త్వరలో అందరికీ అకౌంట్లలో వేస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి నియోజకవర్గానికి 90 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో ఈ నెల 26 నుండి జమ చేస్తున్నామని, రేషన్ కార్డులు కూడా 26 నుండి మంజూరు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుండి గ్రామ సభలు నిర్వహించి రేషన్ కార్డులు రాని వాళ్ళ నుండి ఆప్లికేషన్ లు తీసుకొని మంజూరు చేస్తామని తెలిపారు .అర్హులైన ప్రతి ఒక్కరినకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఇదే కాకుండా పరిగి నుండి ప్రధాన నగరాలు షాద్ నగర్, వికారాబాద్ కు నాలుగు లేన్ల రోడ్లు 240 కోట్లతో మంజూరు అయి టెండర్ పిలవడం జరిగింది అని తెలిపారు. పరిగి నియోజకవర్గాన్ని అభివృధి లక్ష్యంగా పని చేస్తున్నాం అని పరిగి మీదుగా రైల్వే లైన్ పనులు శరవేగంగా కొనసాగుతుంది అని సర్వే పనులు పూర్తి కావొస్తున్నయాయని అని తెలిపారు. తుంకుల్ గడ్డ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని గతంలో వికారాబాద్ జిల్లా ను జోగులాంబ జోన్ నుండి చార్మినార్ జోన్ లోకి పోరాడి తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ప్రతి వార్డులో అభివృధి కొరకు ఎమ్మెల్యే నిధుల ద్వారా పనులు మంజూరు చేయడం జరిగింది అని, పరిగి పట్టణాన్ని ప్రణాళికా ప్రకారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కమిషనర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభల్లో అర్హులందరి పేర్లు ఆమోదించండి

- ఇందిరమ్మ కమిటీలో లేని కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పాల్గొనాలి
- అర్హుల జాబితాను కచ్చితంగా ఆమోదం తెలపాలి
- ఎవరికీ అన్యాయం జరగకుండా చూడండి
- గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరవుతా

-ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

పరిగి, జనవరి 20:

జనవరి 21 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను కూడా కొన్ని గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరు అవుతానని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారుల పైననే ఉందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గుర్తు చేశారు. అధికారులు ఆమోదించిన జాబితాలలో అనేకమంది అర్హుల పేర్లు లేవని ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులందరి పేర్లను జాబితాలో చేర్చి వాటిని గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని గ్రామసభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. తాను కూడా గ్రామసభలలో ఆకస్మికంగా పాల్గొంటానని వెల్లడించారు. అధికారులు గ్రామ సభలలో ఆమోదించిన జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా పంపాలని కోరారు. గ్రామ సభలలో అర్హులైన వారి పేర్లను జాబితాలోకి చేర్చడంలో ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్వయంగా గాని, లేదా 78933 66122, 9052414982 ఫోన్ నెంబర్ల ద్వారా గాని ఫిర్యాదులు చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# కార్యకర్తలే నా ఆత్మీయులు





-కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తా

-కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూలు,(టౌన్)జనవరి 20 ప్రజా జ్యోతి

కార్యకర్తలే నాకు ఆత్మీయులని కార్యకర్తల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని తెలకపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల వల్లనే నేను ఎమ్మెల్యేగా ఉన్నానని ప్రతి కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేసి నా గెలుపుకు కృషి చేశారని 30 సంవత్సరాల తర్వాత నాగర్కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరిదంటే అది కార్యకర్తల కృషి వల్లేనన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా,ఎన్ని కేసులు పెట్టిన మొక్కఓని ధైర్యంతో పార్టీ గెలుపు కృషి చేశారని,అలాంటి కార్యకర్తల సంక్షేమం కోసం వారి కుటుంబ భాగోగవుల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.ఏ అర్ధరాత్రి అయినా సరే కార్యకర్త ఆపదలో ఉన్నాడంటే వారి కోసం అందుబాటులో ఉన్నానని,ఇక మీదట కూడా ఉంటానని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు,సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున ప్రతి కార్యకర్త గ్రామాలలో సమన్వయంతో పనిచేసి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి ఈసారి కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేసి మరోసారి కాంగ్రెస్ కార్యకర్తల బలం చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ రమణారావు.ఆర్టీఏ జిల్లా మెంబర్ గోపాల్ రెడ్డి.తెలకపల్లి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం ఎన్నిక

-అధ్యక్షునిగా కాళ్ల ప్రసాద్

నాగర్ కర్నూల్,జనవరి 20 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో సోమవారం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కాళ్ళ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బాకీ బాలస్వామి,సుభాషిణి, సంతోషమ్మ,ప్రధాన కార్యదర్శిగా ఎల్ల పోగు లక్ష్మణ్,కోశాధికారిగా బాల లక్ష్మయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిద్దె పరుశు రాం,కార్యదర్శిలుగా కుసునూరు నాగభూషణం,మిద్దే సైదులు నల్లగంటి కురుమూర్తి,జంగం శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా రామకృష్ణ,శివశంకర్, పాండు,పర్వతాలు శంకర్,రాధాకృష్ణ,గౌరవ సలహాదారులుగా డొక్కా కురుమయ్య,పగిడాల భగవంతు,వడ్డేమాన్ కృష్ణమూర్తి తో తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

-రోడ్డు భద్రత అందరి బాధ్యత

-జిల్లా ఎస్పీ గైక్వాడ్

-రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కల్వకుర్తి, జనవరి20 (ప్రజా జ్యోతి):

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా ఎస్పీ గైక్వాడ్ అన్నారు.

సోమవారం కల్వకుర్తి పట్టణంలోని రోడ్డు భద్రతా వారోత్సవా లలో సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ పాల్గొని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో మహబూబ్ నగర్ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్థా వరకు 200 మందితో ర్యాలి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్లపై జాగ్రత్తగా వ్యవహారించాలని, నిబంధనలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవ్ చేస్తే ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, మండల ముఖ్య నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, (టౌన్)జనవరి 20 ప్రజా జ్యోతి

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్డు సేఫ్టీ గోడ పత్రికను ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి అతి వేగంతో వాహనాలు నడప రాదని రోడ్డుభద్రతలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రతా నియమాలు అమలు చేయడం సిబ్బంది పని మాత్రమే కాదని ప్రజలందరూ పాటించాలని, ప్రయాణంలో చేసే తప్పులతో ఎన్నో కుటుంబాల జీవితాలు నష్టపోతున్నందున రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను విద్యార్థి దశనుంచే అవగాహన కలిగి ఉండాలని,అతివేగంతో ప్రయాణించడం వాహనాదారుల నిర్లక్ష్య వైఖరి తో పాటు ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు సర్వ సాధరణం అయ్యాయని రోజు అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఎన్నో కుటుంబాలు అనాధలవుతున్నారని,దీంతో పాటు ఆస్తి నష్టం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ ఆర్గనైజేషన్ సభ్యులు,పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఊరెళ్ల గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు

**- నాయకులు స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు**

**- ఊరెళ్ల గ్రామ ప్రజలు**



చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):

ఊరెళ్ళ గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దని నాయకులకు అధికారులకు గ్రామస్తులు వినతి పత్రాన్ని ప్రకటన ద్వారా విడుదల చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. ఊరెళ్ళ గ్రామం భౌగోళికంగా సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ఊరెళ్ళ గ్రామం కన్నా చేవెల్లకు అతి చెరువలో ఉన్న కందవాడ మల్లారెడ్డి కూడా పామేన పలుగుట గ్రామాలను మున్సిపాలిటిలో కల్పకుండా రాజకీయ ఒత్తిళ్లకులోనై కేవలం ఊరెళ్ళ గ్రామాన్ని విలీనం చేయడం తగదు అన్నారు. నాయకుల స్వార్థ రాజకీయాలకు గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టొద్దన్నారు. మా గ్రామం పట్టణీకరణకు అనుకూలంగా లేదని కేవలం గ్రామీణ వ్యవస్థకు మాత్రమే అనుకూలంగా ఉందని గ్రామ ప్రజలు వ్యవసాయ దారులుగా వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో సుమారు 300 మందికిపైగా ఉపాధి హామీ కార్డు ఉందని వారందరూ ప్రతి సంవత్సరం ఉపాధి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలపై అధిక పన్నులు పడతాయని గ్రామీణ ప్రాంత ప్రజలు పన్నులు కట్టలేరన్నారు. గ్రామపంచాయతీ ముద్దు మున్సిపల్ వద్దు అని వారు అన్నారు. కావున గ్రామాన్ని మున్సిపాలిటీలో కల్పద్దని గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి శ్రీనివాస్, ఉబట్టి బీరప్ప, క్యాసాని కరుణాకర్, క్యాసాని శ్రవణ్, బండ్ల భాస్కర్, కరుణాకర్, శ్రీకాంత్, రంజిత్, కరికే సుధాకర్ తదితరులు ఉన్నారు.

# గాంధీ విగ్రహం దగ్గర ఉన్న జాతీయ జెండాను అధికారులు ఎలా తొలగిస్తారు

**-అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :

తన సొంత పైసలతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఆ విగ్రహం వద్ద ఉన్న జాతీయ జెండా ను ఎలా తొలగిస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెపిహెచ్బి కాలనీ ఒకటవ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా దిమ్మకు ఎగిరేయకుండా దిమ్మపోలును జిహెచ్ఎంసి అధికారులు కట్ చేశారు దాని పక్కనే ఉన్న కాంగ్రెస్ దిమ్మెకి జాతీయ జెండాను పెట్టడంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి అధికారులను ప్రశ్నించారు. అధికారుల ధోరణి మార్చుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఇకనైనా పక్కన ఉన్న కాంగ్రెస్ దిమ్మెను తొలగించి విగ్రహం ఏర్పాటు చేసిన రోజు ఉన్న పాత దిమ్మకు జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి,రాజేష్ రాయ్ , సాయి , గోపి ఎర్రబెల్లి సతీష్ రావు, వెంకటేష్ చౌదరి,పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలి

**-తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి**

**-జలమండలి యం.డి కి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి**



కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :

వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎం డి అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, మహేశ్వరీ శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్, బాబురావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొంతమేరకు చేపట్టి మిగతా పనులను పెండింగులో పెట్టారనీ సత్వరం పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగునీరు కలిసి సరఫరా అవుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ జలమండలి అధికారులకు స్థానిక సమస్యలపై ఎక్కటికప్పుడు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిధులకొరతతో పనులు జరగడంలేదని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి పైప్లైన్ ఆధునీకరణ, రిజర్వాయర్ల నిర్మాణం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. అరకొరగా మిగిలిన చిన్నపాటి పనులను కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జలమండలి ఎండీ ప్రత్యేక చొరవ తీసుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



కేశంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తేదీ 21 జనవరి 2025 నుండి 23 జనవరి 2025 వరకు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన గ్రామపంచాయతీ వారి షెడ్యూల్ ను ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేయబోతుంది ఈ పథకాల కు సంబంధించి వారి అభిప్రాయాలు సేకరించడానికి ఈ గ్రామసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ0 ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామాల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఉద్దేశించి మాట్లాడడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి రాజారత్నం తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎమ్మార్వో అజా%శీ% ఆలి ఎస్ ఐ రాజకుమార్ ఏపీవో కృష్ణయ్య తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# జగద్గిరి నగర్ బస్తీలో పాదయాత్ర నిర్వహించిన జెకె శేఖర్ యాదవ్



కుత్బుల్లాపూర్ 20 జనవరి (ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జగద్గిరి నగర్ బస్తీ లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యలు, హ్యాండ్ బోరింగ్ దెబ్బతినడం, బస్ స్టాప్ వద్ద బోర్ మోటార్ పనిచేయకపోవడం వంటి సమస్యలను ప్రజలు వివరించారు. శేఖర్ యాదవ్ సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో బస్తీ అధ్యక్షులు జగన్ ముదిరాజ్, ముత్యాలు, సత్తిరెడ్డి, వెంకటేష్ శివ రెడ్డి, బిక్షపతి రాజు, రవి, యాదిగిరి రాజు, సుధాకర్, జానకిరామ్, ప్రసాద్, సత్యనారాయణ, వేణు, జగదీష్ మరియు ఇతర బస్తీ వాసులు పాల్గొన్నారు. ఈ పర్యటన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే మంచి అవకాశం కల్పించిందని, త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని శేఖర్ యాదవ్ తెలిపారు.

## కాశీ విశ్వేశ్వర పుణ్యక్షేత్రం 55 పర్యాయాలు దర్శించుకున్న మాదాసు అనంత రాములు

**-పుణ్య దంపతులకు ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ శివాలయ దేవాలయ ముఖ్య సలహాదారుడు 72 వయస్సు గల మాదాసు అనంత రాములు, వారి సతీమణి సువర్ణ మహాకుంభమేళ పుణ్య నదులలో మూడు పర్యాయాలు స్నానమాచరించి, ఆ మహా దేవుడు కాశీ విశ్వేశ్వర పుణ్యక్షేత్రం 55 పర్యాయాలు దర్శించుకుని సోమవారంం తిరుగు ప్రయాణంగా పాపిరెడ్డి నగర్ కు విచ్చేసిన సందర్భంగా మాదాసు అనంత రాములు దంపతులకు ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రామిరెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆ పుణ్యదంపతులను ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి యాత్రలు మరెన్నో చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం అని అన్నారు. అలాగే ఆలయ సేవ చేసుకుంటూ ఆయురారోగ్యాలతో వుండాలని వేద పండితులు వేంకటాచార్యులు, గంగాధర్ పంతులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమములో ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, అక్కి రెడ్డి, దశరథ్, తిరుపతి రెడ్డి, శరత్ రెడ్డి, కిరణ్, నరహరి గౌడ్, శ్రీనివాస్ రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ ను సృష్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ వాళ్లను దొంగలంటూ సంబోధించడం సరికాదు**

**-1969 లో హౌసింగ్ బోర్డ్ ప్రారంభించి 1979 లో నిర్మాణాలు ప్రారంభించింది**

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో వేలాది ఇల్లు నిర్మించింది**

**-టిడిపి అధికారంలోకి రాగానే వేలం ద్వారా ప్లాట్ల అమ్మకం ప్రారంభించింది**

**-హౌసింగ్ బోర్డ్ స్థలాలు వేలం వేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే**

**-టిడిపిలో మీరు మున్సిపల్ వైస్ చైర్మన్ కాదా?**

**-టిడిపి నుండి టిఆర్ఎస్ లో చేరి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం శుద్ధిచేటు**

**-టిఆర్ఎస్ లో చేరిన మీరు ఎమ్మెల్యేల ఫిరాయింపు పై మాట్లాడే అర్హత ఉందా?**

**-కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :**

పేద, మధ్యతరగతి వారికి తక్కువ ధరకే వాయిదాల పద్ధతిలో ఇల్లు కేటాయించి రాష్ట్రంలో లక్షలాది మందికి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తాజాగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించిన తీరు పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధన అతిక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటే కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు ఇలాంటి ఇబ్బంది వచ్చిందని ఆయన ప్రశ్నించారు. 1969లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్ పల్లి ప్రాంతంలో హౌసింగ్ బోర్డ్ ద్వారా 1300 ఎకరాలకు పైగా స్థలాన్ని సేకరించి 1979లో అప్పటి ముఖ్య మంత్రి మర్రి చెన్నారెడ్డి హయంలో భరత్ నగర్ నుండి మొదలుకొని కూకట్ పల్లి కాలనీలో నిర్మాణాల ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి హాయంలో ఒక ఒక్క నిర్మాణం సైతం నిర్మించలేదు. అంతేకాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాయంలో మలేషియన్ టౌన్షి పేరిట నిర్మించిన ఐజయం సంస్థకు 37 ఎకరాలు కేటాయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆలయాలు, మసీదులు, చర్చ్ లకు ప్రభుత్వం అధికారికంగా స్థల కేటాయింపులు జరుపదని, హౌసింగ్ బోర్డ్ స్థలం ప్రభుత్వ ధన నిర్ణయించిన నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లిస్తే కేటాయించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఇంకా టిడిపి వాసన పోలేదని, టిడిపిలో గెలుపొంది టిఆర్ఎస్ లోకి వెళ్లి ఇంకా టిడిపి నాయకులతో దోస్తానా చేస్తున్న మీకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పక్కన బెట్టి దమ్ముంటే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి గెలిచే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కొన ఊపిరితో ఉందని అందుకే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మతి భ్రమించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై దొంగలు అంటూ పరుష పదజాలంతో మాట్లాడడం ఆయన దివాళకోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ దుకాణం బందు కావడం ఖాయమని భావించి 1999లో అభివృద్ధి చేశానని చెబుతూ తిరిగి టిడిపిలోకి వెళ్తావా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసభ్య పదజాలంతో విమర్శిస్తే భవిష్యత్తులో రాజకీయ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## సిపిఐ జనరల్ బాడీ మీటింగ్ ను జయప్రదం చేయండి

**- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి**



**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ ఫేస్ టులో మండల కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పాల్గొని వారు మాట్లాడుతూ... ఈనెల 28 వ తేదీన చేవెళ్లలో కెజిఆర్ గార్డెన్లో సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు. కావున పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు రైతులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బి సుభాన్ రెడ్డి, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పనివారల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ షౌరీలు, మండల కౌన్సిల్ సభ్యులు ఒగ్గ సత్యనారాయణ, అంజిరెడ్డి, పెంటయ్య, ఎలీషా, పోచయ్య, యాదగిరి, శ్రీకాంత్ సాయిలు, మల్లేష్, లలిత, సుగుణమ్మ రమాదేవి వినోద, నర్సింలు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావును కలిసిన ఎత్తరి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :**

మాజీ రాజ్యసభ సభ్యుడు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావును ఆల్విన్ కాలనీ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుడు ఎత్తిరి రమేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్విన్ కాలనీ 124 డివిజన్ అధ్యక్షుడు ఎత్తరి రమేష్ ని గరికపాటి మోహన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను నాయకులను అనుసంధానం చేసుకొని రాబోవు కార్పొరేటర్ ఎలక్షన్లలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని, రాజకీయపరంగా బీసీ నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ లో కూకట్ పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కార్యాలయం ప్రారంభం



కూకట్ పల్లి, జనవరి 20 (ప్రజా జ్యోతి) :
చైర్మన్ తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనల్స్ కార్పొరేషన్ దీపక్ జాన్ ఆశీర్వాదంతో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పర్యవేక్షణలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిష్టఫర్ ని సన్మానించి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్లో క్రిస్టియన్ కమిటీలు నియమించి కాంగ్రెస్ పార్టీకి క్రిస్టియన్ మైనార్టీ కి వారధిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హౌసిటోచర్, జాన్, ఫణీంద్ర కుమార్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అర్ ఏ పాల్, పొడుగు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ చైర్మన్ ను సన్మానించిన యువ నాయకులు

జనవరి 20 (ప్రజా జ్యోతి) :
మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర నూతన పాలకమండలి కమిటీ సభ్యులను ముఖ్యఅతిథిగా పాల్గొని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్, వైస్ చైర్మన్ భీమన్న, సభ్యులను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.



## ప్రజా వాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ
చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):
సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ తెలిపారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ పరిధిలోని 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. వీటిని ఆయా శాఖల వారికి పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయ ఇన్చార్జి రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

-ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు
-1999 -2000పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక
-జీవితంలో కొన్ని కోట్లు సంపాదించిన కలగని ఆనందం
-మంచి స్నేహం స్కూల్లో బాల్య వయసులో లభిస్తుంది



మొయినాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి)
ఎక్కడో పుట్టి .ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మొయినాబాద్ మండల్ కనక మామిడి జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 45 మంది ఒకే వేదికపైకి చేరుకొని దాదాపు కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం మొయినాబాద్ మండల కేంద్రంలోని కనకమామిడి వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సమావేశానికి గుర్తుపెట్టుకోవాల్సిన విషయం. ఎంత సంతోషంగా ఉన్నామా లేదా అని జీవితంలో ఆ ఒక్కటి చాలా చాలా అవసరం. సంతోషంగా మనం ఉండలేకపోతే ఎంత ఆస్తి అంతస్తులు ఉన్న సంతృప్తిగా సంతోషంగా ఉండలేము. ఇటువంటి సమావేశంలో మనము మనస్ఫూర్తిగా ఒకరిని ఒకరు పలకరించుకున్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. చిన్నపాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ. 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు కనకమామిడి ఫామ్ హౌస్ లో ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సాహంగా ఉల్లాసంగా. సందడిగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు నారాయణ. రంగయ్య. సత్యనారాయణ. జాఫర్. వసంత. కిష్టప్ప. హేమలత. ఏలిజబెత్. ఖాదర్. విద్యార్థులు, వీరాచారి. కనక మామిడి మాజీ వార్డు సభ్యులు బాల మల్లేష్. నర్సింలు. దామోదర్. పాండురంగ. విటల్ ముదిరాజ్. లక్ష్మీకాంత్. శ్రీనివాస్. రజినీకాంత్. సుమన్. రాజశేఖర్. మీనా కుమారి. విశాల. ఉమాదేవి. లక్ష్మి. శైలజ. గిరిజ. విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకులు మార్చే ఎస్సీ వర్గీకరణకు సిద్ధం కావాలి

– ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు పిలుపు
– ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం
– నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం



యాచారం, జనవరి 20 (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్ధపురం శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ చట్టాన్ని రాష్ట్రం అమలు చేయాలని లక్ష డప్పులు వెయ్యి గొంతుల సమరశీల ఉద్యమానికి మాదిగలు సిద్ధమయ్యారని అన్నారు.. ప్రపంచంలో లక్ష డప్పుల వెయ్యి గొంతుల పోరాటం ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తోందన్నారు. ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, తీర్పును గుర్తించి పాలకులు అమలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎంఎస్పి ఇంచార్జ్ కాళ్ళ పాండు, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, బోడ అబ్బయ్య, చింతుల్ల సాయిలు, ఈర్లపల్లి బాబు, నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలక మండలి

శామీర్ పేట్, జనవరి 20,(ప్రజాజ్యోతి)
తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవర యాంజల్ లో శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థాన నూతన చైర్మన్ గా పెండం లక్ష్మినారాయణ, 5 మంది ధర్మకర్తలు, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోట కూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు సేకరించి ఆలయ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తాం అని అన్నారు. గ్రామ నాయకులు , యువకులు ఆలయ అభివృద్ధి కోసం తోడ్పడాలని పలువురు సూచించారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని దేవాలయ నూతన చైర్మన్ పెండం లక్ష్మీ నారాయణ తెలిపారు. తనను దేవాలయ కమిటీ చైర్మన్ గా నియమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ , ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి , శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలి






- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- అధికారులతో గ్రామసభల సన్నాహక సమావేశం
- గ్రామసభల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం

**యాచారం, జనవరి 20 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలపై మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేటి నుంచి ఈనెల 24 వరకు గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో గ్రామ సభలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించబడతాయన్నారు. పథకాల అమలులో భాగంగా లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గ్రామ సభలలో ఇంతవరకు దరఖాస్తు చేసుకొననివారు ఎవరైనా తమ దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. గ్రామ సభలలో సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించబడతాయన్నారు. ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సభలలో ప్రజల స్వచ్ఛందంగా పాల్గొని సహకరించి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంఎఓ రవినాద్, ఆయా శాఖల అధికారులతో పాటు పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, సీసీలు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం

- లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన దేవర వెంకట్ రెడ్డి,బండారి ఆగి రెడ్డి



**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):**

హనుమాన్ దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం అందజేశారు. సోమవారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి లక్ష రూపాయల విరాళాలని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచులు భీమయ్య, సత్తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మైసమ్మ తల్లి ఆలయ హుండీ రూ.2.23 లక్షలు





**ఘట్కేసర్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రంలో గట్టు మైసమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ హుండీని లెక్కించారు. జాతర సందర్భంగా హుండీ ఆదాయం రూ.2,23, 298 వచ్చినట్లు ఈఓ భాగ్యలక్ష్మి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్పన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, బండారి ఆంజనేయులు గౌడ్, కడపోల్ల మల్లేష్,బేతాళ నర్సింగ్ రావ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్ రెడ్డి, మామి%శీ%డ్ల చిత్తారి యాదవ్, బొక్క జంగారెడ్డి డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎర్రోళ్ల సత్యనారాయణ, గ్యారా బాలయ్య నాయకులు అశ్రఫ్ అలీ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభల జీప్ జాత

**కల్హే ర్.20. జనవరి ట ప్రజా జ్యోతి.**




నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హే ర్ మండల కేంద్రం లో సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా సీపీఎం జీప్ జాత కల్హేర్ చేరుకుంది. సీపీఎం పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లపల్లి.రమేష్ మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలో రానున్న మూడు సంవత్సరాలకు సంబంధించిన భవిష్యత్ ప్రణాళిక రూపొందించి ప్రణాళిక బద్ధంగా పోరాడుతారన్నారు. రైతులకు. రైతు అనుబంధ సంస్థలు. కార్మిక బలహీన బడుగు వర్గాల. సమస్యలపై ముందుండి పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ డివిజన్ నాయకులు, కళాకారులు ప్రజలు. పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి జనవరి 20 (ప్రజా జ్యోతి)**



రాయికోడ్ మండల సంగాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల మాజీ ఎంపీటీసీ గారి భర్త సుభాష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గారి తండ్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అందోల్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. జెండా మోసిన ప్రతీ కార్యకర్తను పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారితో మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, ఆలయ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, వరం వైస్ చైర్మన్ తుకారం, కో ఆప్షన్ నెంబర్ ఆబేదలి,మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, హనుమంతు, కాశీ బసవరాజ్, రామన్న, పవన్, విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ సౌకారి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కోహెడ,జనవరి 20 ( ప్రజా జ్యోతి ):**



తంగళ్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరు అయిన చెక్కులను గ్రామ చావడిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని సంపత్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై లబ్దిదారులకు చెక్కులను అందించారు. లబ్దిదారులు:కొత్తూరి లక్ష్మి 60,000/- ,మద్దెల పర్శరాములు 42,000/-,మౌటమ్ బాలేందర్ 17,500/- ,బిట్ల వెంకవ్వ 15,000/-,గడ్డం లచ్చవ్వ 13,500/-మొత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన సాయం లబ్దిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.